జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 26, ఆగస్టు 2024

డిజిటల్ మీడియాలో..

# జయహో "మహానాడు"







## 1,51,838 మంది మహానాడు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్

మార్చి 1న ప్రారంభమైన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

## మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో



బోడేపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 26, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఎన్టీఆర్ నిజంగా యుగ పురుషుడు

10లో




# భలే భలే సత్తిబాబు..

## అయ్యో ఫాపం జగన్‌బాబు!

- ఇప్పుడు ప్రతిపక్షనేత బొత్స నే
- ప్రకటించిన మండలి ఛైర్మన్
- జగన్‌కు దక్కని ప్రతిపక్షనేత హెూదా
- వైసీపీ ఫ్లోర్ లీడర్ పాత్రకే జగన్ పరిమితం
- ప్రోటోకాల్ జాబితాలో కనిపించని జగన్ పేరు
- ప్రోటోకాల్‌లో బొత్స పేరే ముందు
- సత్తిబాబుకు క్యాబినెట్ హెూదా
- అసెంబ్లీ గేటులో ఎంట్రీకి బొత్సకే అనుమతి
- జగన్ కారు బయటనే
- జగన్ అధికార విలాపం





(మార్తి సుబ్రహ్మణ్యం)

కాలం కలిసి రాకపోతే తాడే పామై కరుస్తుందంటారు. ఐదేళ్ల పాటు అధికారదర్పం వెలగబెట్టి, అంతులేని అధికారం అనుభవించిన నేత.. అనంతరకాలంలో అసెంబ్లీ గేటులోకి కారులో వెళ్లలేని దయనీయం ఊహించుకుంటే ఎలా ఉంటుంది?.. అచ్చం జగన్‌లా ఉంటుంది! తాను టికెట్ ఇస్తే గెలిచిన ఎమ్మెల్సీ దర్జాగా అసెంబ్లీ గేటులోకి ప్రొటోకాల్‌తో కారులో దూసుకుని వెళుతుంటే.. ఆయనకు టికెట్ ఇచ్చిన తాను మాత్రం గే టు బయటే దిగి, చేతులు పిసుక్కుంటూ, పిచ్చి నవ్వులు నవ్వుకుంటూ లోపలికి వెళితే ఎంత అవమానంగా ఉంటుంది? మరెంత నామర్దాగా ఉంటుంది? అచ్చం జగనన్నలా ఉంటుంది! ఇప్పుడు ఏపీలో మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పరిస్థితి కూడా సరిగ్గా అంతే ఉంటుంది. ఫాఫం జగనన్న!!

ఐదేళ్ల అంతులేని అధికారం అనుభవించి, పదికిలోమీటర్ల దూరానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లేంత రాజసం అనుభవించిన జగనన్న.. ఇప్పుడు ఇండిగో లాంటి విమానాల్లో ఆర్డినరీ క్లాసులో తిరుగుతున్న దుస్థితి. అలాంటి జగనన్నకు లేటెస్టుగా ఐదేళ్లకు సరిపడా మరో చేదు ఘటన ఎదురయింది.

ఇటీవల జరిగిన విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వైసీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా.. 2లో





# తెలంగాణ టీడీపీ కమిటీలు రద్దు

- అధికారంలోకి వచ్చేలా పనిచేయండి
- కింది నుంచే నాయకుడిని ఎన్నుకోండి
- తెలంగాణ టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు
- టీటీడీపీ నేతల పనితీరుపై బాబు అసహనం
- కొంతమందికి అవకాశం ఇచ్చి తప్పు చేశా
- నా అంచనాకు తగినట్లు పనిచేయడం లేదు
- ఇకపై అలాంటి పొరపాట్లు జరగవు
- పార్టీ సభ్యత్వంలో మీ సత్తా చూపండి
- నేను ఇక్కడ ఎక్కువ దృష్టి పెట్టలేను
- మీరే నాయకులుగా ఎదగండి
- ఆఫీసులో కూర్చుంటే కుదరదు
- తెలంగాణ తమ్ముళ్ల తీరుపై బాబు అసంతృప్తి

11లో

# శభాష్ లోకేష్!

- యువత నైపుణ్య వృద్ధిలో ఏపీని నెంబర్ 1గా చేసేందుకు తొలి అడుగు
- నారాను ప్రశంసించిన బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

విజయవాడ, మహానాడు:

ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దేశంలోనే మొదటి రాష్ట్రంగా మిగతా.. 2లో





## గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

4లో



# అనితకు నీరా'జనం'

- సోషల్ మీడియాని షేక్ చేస్తున్న హెూమ్ మినిస్టర్ అనిత
- ఏపీలో ట్రూ ఫైటర్‌గా పేరు తెచ్చుకున్న హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత
- క్వీన్ ఆఫ్ ది మాస్‌గా సోషల్ మీడియాలోనూ పాపులర్
- అన్ని పాపులర్ సోషల్ మీడియా సైట్స్‌లో లక్షల్లో ఫాలోవర్స్

2లో

# వాల్మీకి స్కామ్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల పాత్ర

- వి6 బిజినెస్ సొల్యూషన్స్‌కు డబ్బులు బదిలీ
- వాల్మీకి సంస్థ ద్వారా ట్రాన్స్ఫర్ అయిన డబ్బులతో బంగారం కొనుగోలు
- ఈ కంపెనీ ఎవరిదో కాంగ్రెస్ నేతలు స్పష్టం చేయాలి
- వాల్మీకి స్కామ్ డబ్బులను పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగించారు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కామ్‌పై వివరణ ఇవ్వాలి
- స్కామ్‌పై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదు?
- బీఆర్ఎస్ నేత పుట్టా విష్ణువర్ధన్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాంగ్రెస్. కర్ణాటకలో వాల్మీకి స్కామ్ లో తెలంగాణ కాంగ్రెస్ నేతల పాత్ర ఉంది. కాంగ్రెస్ పార్టీ దేశానికి అవసరం లేదని గాంధీ చెప్పారు. దేశంలో ఏ నుండి జెడ్ వరకు కాంగ్రెస్ మిగతా.. 2లో



# హైడ్రా.. హల్‌చల్

- అక్రమ కట్టడాలపై బుల్డోజర్లు
- నాగార్జుననూ వదలని హైడ్రా
- 18 చోట్ల కూల్చివేతలు
- 100 ఎకరాల్లో కట్టడాలు ధ్వంసం

హైదరాబాద్,మహానాడు:

హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఇప్పటివరకు హైడ్రా చేపట్టిన కూల్చివేతలపై తాజాగా ప్రభుత్వానికి ఓ నివేదిక అందజేశారు. నగరం నలువైపులా కొన్ని చెరువులు, కుంటలు, నాలా లతో పాటు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపైకి హైడ్రా బుల్డోజర్స్ వెళ్తోన్న సంగతి తెలిసిందే.

నిన్నటివరకు హైడ్రా చేపట్టిన కూల్చివేతలు ఒక ఎత్తయితే.. నిన్న కూల్చిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ మరో ఎత్తు. ఇదేకాకుండా ఒకరి ద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు సైతం చెరువులను, కుంటలను కబ్జా చేసి మిగతా.. 2లో


# అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించాలి

- విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారేందుకు ప్రోత్సాహం అందిస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- స్పేస్ కిడ్జ్ ఇండియా ంంసంస్థ ప్రతినిధులతో భేటీ
- రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటుపై చర్చ



హైదరాబాద్,మహానాడు:

అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందు కెళ్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మిగతా.. 2లో



చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం

3లో



విజయవాడలో 'మంకీ పాక్స్' కలకలం

3లో



బీజేపీ సభ్యత్వ నమోదు పండుగలా జరగాలి

4లో




తెరమీద హీరో.. మరి నిజ జీవితంలో...?

12లో



కిడ్నీబాధిత గ్రామంపై కలెక్టర్ సృజన నజర్

8లో



హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

8లో



తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు

11లో



పెద్దారెడ్డిపై నియోజకవర్గ బహిష్కరణ వేటు

12లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 26, ఆగస్టు 2024


# శభాష్ లోకేష్!

(మొదటిపేజీ తరువాయి..)

నైపుణ్య గణన(స్కిల్ సెన్సస్)ని అర్థవంతంగా చేపట్టి చరిత్ర సృష్టిస్తున్నారు.. ఇది రాష్ట్రంలోని అన్ని వయసుల వారికి, ప్రముఖంగా యువకులు, విద్యార్థులకు నైపుణ్య వృద్ధితో సానుకూల ఫలితాలను ఇవ్వడానికి అవకాశం కలుగుతుందని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఏపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ అభినందించారు.

ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నైపుణ్య వృద్ధితో యువత సరైన అవకాశాలు పొందడం ద్వారా ప్రయోజనం పొందుతారు..

ఈ కార్యక్రమం దేశ ప్రయోజనాల కోసం అన్ని ఇతర రాష్ట్రాల్లో అమలు చేయడానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నేడు నైపుణ్యంతో కూడిన మంచి విద్య యువతకు వారి ఉద్యోగం లేదా వ్యాపార వ్యవహారాలలో అత్యధిక ప్రయోజనాలను అందిస్తుందని, నైపుణ్య వృద్ధి లేకుంటే గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీని కలిగి ఉన్నా సరైన అవకాశాలు పొందలేకపోతున్నారిన తెలిపారు. ఇంకా, కేంద్ర ప్రభుత్వం 2024 - 25 బడ్జెట్‌లో 2 లక్షల కోట్లు నైపుణ్యాభివృద్ధికి కేటాయింపులు చేసి, రాబోయే అయిదేళ్ళలో దేశంలోని 4.10 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్య అవకాశాలను కల్పించేందుకు లక్ష్యంగా పెట్టుకుందని ఈ సందర్భంగా దినకర్ పేర్కొన్నారు. యువత నైపుణ్య వృద్ధిలో ఏపీని మొదటి స్థానంలో నిలపడానికి మంత్రి నారా తొలి అడుగు వేశారని ప్రశంసించారు.

# హైడ్రా.. హల్‌చల్

(మొదటిపేజీ తరువాయి..)

నిర్మించిన స్థలాల్లోని నిర్మాణాలను సైతం హైడ్రా కూల్చివేసింది.

దీంతో చెరువులను, నాలా లను ఆక్రమించి అక్రమ కట్టడాల నిర్మాణం చేపట్టిన వాళ్ల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. హైడ్రా కూల్చబోయే తరువాతి జాబితాలో ఇంకా ఎవరె వరు ఉండుంటారు అనే సస్పెన్స్ అందరిలోనూ ఉంది.

ఈ నేపథ్యంలోనే హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక అందించడం ప్రస్తుతం అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. హైడ్రా నివేదికలో ఏముందనేదే ఆ ఆసక్తికి కారణమైంది.

ఇంతకీ హైడ్రా నివేదికలో ఏముంది ? హైదరాబాద్ నగరం పరిధిలో ఇప్పటి వరకు 18 వేర్వేరు చోట్ల కూల్చివేతలు చేపట్టినట్లు హైడ్రా నివేదికలో పేర్కొంది.

ఆ జాబితాలో అక్కినేని నాగార్జున, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావు, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబిన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా, మంథని బీజేపి నేత సునీల్ రెడ్డి, నందగిరి హిల్స్‌లో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరుడు నిర్మించిన కట్టడం, ప్రొ కబడ్డీ లీగ్ యజమాని అనుపమ, కాంగ్రెస్ నేత పల్లంరాజు సోదరుడికి చెందిన నిర్మాణాలు ఉన్నాయి.

ఇవేకాకుండా బంజారా హిల్స్, లోటస్ పాండ్, అమీర్‌పేట, గాజుల రామారం, మన్సూరాబాద్ ప్రాంతాల్లోనూ అక్రమ నిర్మాణాలపై ఫోకస్ చేసినట్టు హైడ్రా నివేదికలో పొందుపరిచారు. 18 చోట్ల కూల్చిన నిర్మా ణాల మొత్తం స్థలం 43.94 ఎకరాల వరకు ఉందని హైడ్రా తమ నివేదికలో స్పష్టంచేసింది. ఈ అధికారిక నివేదిక ప్రభుత్వానికి అందక ముందు వరకు హైడ్రా కూల్చిన నిర్మాణాల స్థలాల మొత్తం దాదాపు 100 ఎకరాల వరకు ఉంటుందనే టాక్ వినిపిం చింది. కానీ అసలు స్థలం అందులో సగమేనని ఈ నివేదిక వెల్లడించింది.

# వాల్మీకి స్కామ్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల పాత్ర

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వాల హాయంలో స్కామ్‌లు జరిగాయి. కాంగ్రెస్ నేతృత్వం లోని యూపీఏ పాలనలో ఐదు లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని అనేక సంస్థలు చెప్పాయి.

సైనికుల కోసం కేటాయించిన భూముల్లో ఆదర్శ్ కుంభకోణం చేసింది కాంగ్రెస్ పార్టీ. పంచభూతాలన కాంగ్రెస్ పార్టీ మింగింది. కర్ణాటక లో వాల్మీకి గిరిజన సంక్షేమ

నిధి నుండి డబ్బులు ఇతర అకౌంట్స్ లోకి వెళ్లాయి. వాల్మీకి గిరిజన సంక్షేమ నిధి సూపరింటెండెంట్ సూసైడ్ నోట్ లో అవినీతి బయటపడింది. కర్ణాటక మంత్రి నాగేంద్ర ప్రస్తుతం జైల్లో ఉన్నారు.

వాల్మీకి సంస్థ డబ్బులను తెలంగాణ,ఏపీకి తరలించారు. వాల్మీకి సొసైటీ లో 90 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కర్ణాటక సీఎం సిద్ద రామయ్య అసెంబ్లీలో చెప్పారు. 90 కోట్లలో తెలంగాణకు 45 కోట్లు వాల్మీకి సంస్థ నుండి బదిలీ అయ్యాయి. ఏపీకి మరో 45 కోట్లు వాల్మీకి సంక్షేమ నిధి డబ్బులు బదిలీ చేశారు. తొమ్మిది ప్రయివేటు అకౌంట్స్ నుండి తెలంగాణకు డబ్బులు బదిలీ అయ్యాయి. ఎవరికి డబ్బులు చేరాయో ప్రజలకు తెలియాలి.

వి6 బిజినెస్ సొల్యూషన్స్ కు డబ్బులు బదిలీ అయ్యాయి. ఈ కంపెనీ ఎవరిదో కాంగ్రెస్ నేతలు స్పష్టం చేయాలి. ఈ స్కామ్ విషయంపై బీజేపీ నేతలు స్పందించాలి. వాల్మీకి స్కామ్ లో తెలంగాణకు చెందిన సత్యనారాయణ వర్మను అరెస్టు చేశారు. సత్యనారాయణ వర్మ స్పోర్ట్స్ కారు కొనుగోలు చేశారు. దీనిపై ఇప్పటికే ఈడీ,సీబీఐ కేసులు నమోదు చేసింది. వాల్మీకి సంస్థ ద్వారా ట్రాన్స్ఫర్ అయిన డబ్బులతో బంగారం కొనుగోలు చేశారు.

పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే కర్ణాటక నుండి తెలంగాణకు డబ్బులు

వచ్చాయి. వాల్మీకి స్కామ్ డబ్బులను పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగించారు. కర్ణాటకలో సీఎం సిద్ధ రామయ్యను తప్పిస్తే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కర్ణాటక మంత్రి సతీష్ జార్కోలి అన్నారు. వాల్మీకి స్కామ్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల పాత్రను బయటపెట్టాలి. కాంగ్రెస్ పార్టీ స్కామ్ పై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదు? రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కామ్ పై వివరణ ఇవ్వాలి.



# అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. శాస్త్రవేత్తలుగా మారేం దుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆదివారం సాయంత్రం రష్యాకు చెందిన వ్యోమగామి సెర్గి



కోర్సకొవ్, స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని ఉప ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో వాళ్ల చేసిన పరిశోధనలు, తయారు చేసిన శాటిలైట్ల గురించి వివరించారు. ఇటీవల తయారు చేసినా అతి చిన్న శాటిలైట్ డిప్లయర్ ను చూపించి దాని పనితనాన్ని వివరించారు.

౨ స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలి

అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలంటే రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలని స్పేస్ కిడ్జి ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈవో డా. కేశన్ కోరారు. స్పేస్ పార్క్ నాసా లో మాత్రమే ఉందని, మన దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అంతరిక్ష రంగంపై మరింత అవగాహన పెంచవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు.



## రష్యా వ్యోమగామికి సత్కారం

ఈ సందర్భంగా వ్యోమగామి సెర్గి కోర్సకొవ్ నుపవన్ కళ్యాణ్ సత్కరించారు. చంద్రయాన్ -3 రాకెట్ నమూనాను బహుకరించారు. సెర్గి ఆరు నెలలపాటు అంతరిక్షంలో ఉన్నారు. అక్కడి విశేషాలను, అంత కాలం ఏ విధంగా ఉండగలిగారు, అక్కడ పరిశోధించిన అంశాల గురించి పవన్ కళ్యాణ్ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆయన కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన రష్యన్ వంటకాలను రుచి చూపించారు. ఈ సమావేశంలో స్పేస్ కిడ్జ్ ఇండియా ప్రతినిధులు సభ్యులు యజ్ఞసాయి, ఎస్.బి. అర్జునర్, సాయి తన్య తదితరులు పాల్గొన్నారు.

# భలే భలే సత్తిబాబు..
# అయ్యో ఫాపం జగన్‌బాబు!

(మొదటిపేజీ తరువాయి..)

దానితో ఆయనను శాసనమండలిలో పార్టీ నాయకుడిగా నియమించాలని, స్వయంగా జగనన్నే మండలి చైర్మన్‌కు లేఖ రాశారు. అంతకుముందు గుంటూరు లేళ్ల అప్పరెడ్డి, మండలిలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. బొత్స ఎప్పుడైతే ఎమ్మెల్సీగా గెలిచారో, వెంటనే అప్పిరెడ్డి తన ప్రతిపక్ష నేత పద విని త్యాగం చేసి, బొత్సకు ఆ హోదా ఇచ్చేశారు.

ఇప్పుడు ఒకసారి వెలగపూడిలోని శాసనసభ-శాసనమండలికి వెళితే.. అసెంబ్లీలో 11 మంది ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలకు జగన్ నాయకుడు. అంటే వైసీపీ ఫ్లోర్ లీడర్



అన్నమాట. ప్రతిపక్షనేత కాదు. గతంలో 23 మంది ఎమ్మెల్యేలున్న చంద్రబాబునాయుడు ప్రతిపక్షనేతగా పనిచేశారు. ప్రతిపక్ష పాత్ర హోదా అంటే క్యాబినెట్ మంత్రితో సమానం అన్నమాట. ఆ ప్రకారంగా మంత్రికి దక్కే సౌకర్యాలన్నీ విపక్ష నేతకు దక్కుతాయి. ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన కారు గేటు లోపలికి వెళ్లే వెసులుబాటు ఉండేది.

కారణం సంఖ్యాబలం. లేకపోతే చంద్రబాబునాయుడుకూ ఆ సౌకర్యం ఉండదు. బాబు దక్షిణ భారతదేశంలోనే ఎక్కువ సెక్యూరిటీ ఉన్న ఏకైక నాయకుడు. అయినప్పటికీ, అసెంబ్లీ వ్యవహారాల్లో అది పనికిరాదు. కేవలం సంఖ్యాబలం ఉన్న ప్రతిపక్ష నేత కారునే లోపలికి అనుమతిస్తారు. లేకపోతే సాధారణ ఎమ్మెల్యే మాదిరిగా గేటు బయట కారు దిగి, ఫ్యాంటు జేబులో చేతులు పెట్టుకుని లోపలికి వెళ్లాల్సిందే.

ప్రస్తుతం మాజీ సీఎం హోదాలో జగన్ జడ్ ప్లస్ క్యాటగిరిలో ఉన్నారు. అది బయట మాత్రమే. ఆ హోదా అసెంబ్లీ గేటులోపలికి వచ్చేందుకు పనికిరాదు. ఎందుకంటే.. హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పినట్లు, జగన్ ఆఫ్టరాల్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే. ఆయనకు ఎలాంటి ప్రత్యేకతలూ లేవు. దట్సాల్!

మరి అదే జగన్ టికెట్ ఇచ్చి, ఎమ్మెల్సీగా గెలిపించిన బొత్స సత్యనారాయణ మాత్రం ప్రొటోకాల్ ఉన్న ప్రధాన ప్రతిపక్షనేత. ఆయన కారును అసెంబ్లీ గేటులోపలికి అనుమతించాల్సిందే. ఆయన క్యాబినెట్ ర్యాంకు ఉన్న నేత మరి! మంత్రులకు ఎన్ని సౌకర్యాలుంటాయో బొత్సకూ అన్ని సౌకర్యాలుంటాయి. ఎందుకంటే శాసనమండలిలో వైసీపీకి పూర్తిస్థాయిలో బలం ఉంది కాబట్టి!

మరిప్పుడు ఎవరు గొప్ప? తాను టికెట్ ఇస్తే గెలిచి, గేటు లోపలికి దర్జాగా కారులో వెళ్లే సత్తిబాబా? లేక 174 మందికి టికెట్ ఇచ్చి, 11 మందికి తానే లీడర్‌గా ఉంటూ.. స్పీకర్ దయాదాక్షిణ్యాల మీద, ఇప్పటివరకూ లోపలికి వస్తున్న జగన్ గొప్పవాడా? ఇదీ ఇప్పుడు సరికొత్త టాపిక్.

జగన్ కారును మొన్నటి అసెంబ్లీ సమావేశాల వరకూ లోపలికి వచ్చేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పెద్దమనసుతో దయతలచి అంగీకరించారు. అది కూడా పయ్యావుల అభ్యర్థనతో. కానీ అది వచ్చే సమావేశాల్లో కుదరదు. ఎందుకంటే.. తన తోటి ఎమ్మెల్యే జగన్ కారును లోపలికి అనుమతించినప్పుడు, వై ప్లస్ సెక్యూరిటీలో ఉన్న తన కారును ఎందుకు అనుమతించరంటూ.. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఇప్పటికే అసెంబ్లీ సెక్యూరిటీని ప్రశ్నించారు. అంతేకాదు. తన కారును కూడా లోపలికి పంపించాలని ఆయన ఏకంగా స్పీకర్‌కు లేఖ రాశారు. దానితో నిజమేకదా అనుకున్న అయ్యన్న.. రఘురామరాజుతో ఎందుకొచ్చిన పంచాయితీ అనుకుని, ఆయన కారును లోపలికి అనుమతించాలని ఆదేశాలించాల్సి వచ్చింది.

దీన్ని బట్టి ఇకపై జరిగే అన్ని అసెంబ్లీ-కౌన్సిల్ సమావేశాలకు వైసీపీ అధినేత జగన్, కేవలం పులివెందుల ఎమ్మెల్యేగా.. అందరి ఎమ్మెల్యేల మాదిరిగానే అసెంబ్లీ గేటు దగ్గర కారు దిగి, లోపలికి వెళ్లాలి. అదే సమయంలో.. మండలిలో ప్రతిపక్ష నేతగా జగన్ అవకాశం ఇచ్చిన బొత్స సత్యనారాయణ కారు, దర్జాగా లోపలికి వెళతుందన్నమాట. జగనన్న భాషలో చెప్పాలంటే.. దేవుడి స్క్రిప్ట్ ఇలాగే ఉంటుదేమోనన్నది రాజకీయ పండితుల ఉవాచ.

# అనితకు నీరా'జనం'

- సోషల్ మీడియాని షేక్ చేస్తున్న హోమ్ మినిస్టర్ అనిత
- ఏపీలో ట్రూ ఫైటర్‌గా పేరు తెచ్చుకున్న హోమ్మినిస్టర్ వంగలపూడి అనిత
- క్వీన్ ఆఫ్ ది మాస్‌గా సోషల్ మీడియాలోనూ పాపులర్
- అన్ని పాపులర్ సోషల్ మీడియా సైట్స్‌లో లక్షల్లో ఫాలోవర్స్



**అమరావతి,మహానాడు:** ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి, తెలుగు మహిళా స్టేట్ ప్రెసిడెంట్ వంగలపూడి అనిత చాలా ధైర్యంగా మాట్లాడతారు. అసెంబ్లీలోనైనా, అసెంబ్లీ బయట అయినా సరే ఆమె ప్రత్యర్థులను మాటలతోనే చిత్తు చేస్తారు. ఎన్ని అవమానాలు ఎదురైనా వాటన్నిటినీ ఎదురొడ్డుతారు. అందుకే ఈమెను "ఫైటర్" అని పిలుస్తుంటారు.

ఆమె ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో "క్వీన్ ఆఫ్ ది మాస్" గా పాపులర్ అయ్యారు. అనిత 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పాయకరావుపేట ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. వంగలపూడి అనిత 2009లో ఆంధ్రా యూనివర్సిటీ నుంచి MA, M.Ed పూర్తి చేశారు. ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. ఆపై రాజకీయాల్లోకి వచ్చారు.



అనిత చాలా తెలివైన వారని చెప్పుకోవచ్చు. ఆమె సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ప్రతి విషయంపై స్పందిస్తారు. ప్రతిపక్ష నేతలు చేసే వ్యాఖ్యలకు దిమ్మతిరిగే కౌంటర్లు ఇవ్వడంలో ఆమె నేర్పరి. విజయసాయి రెడ్డి వంటి వైసీపీ సీనియర్ నేతల నోర్లు కూడా ఆమె సింపుల్‌గా మూయించారు.

సోషల్ మీడియా ప్లాట్‌ఫామఎక్స్ లేదా ట్విట్టర్‌లో 84 వేల దాకా ఫాలోవర్లు ఉన్నారు. అనిత తాను చేస్తున్న పనులకు సంబంధించిన ఫొటోలు, అలానే సమాచారాలను ఎప్పటికప్పుడు ట్విట్టర్ వేదికగా పంచుకుంటారు. ఆమె రోజూ వెళ్లే ప్రాంతాలు, ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు, పనులను ట్విట్టర్ ద్వారా తెలుసుకోవచ్చు.

ఇటీవల ఆమె ఒక ప్రమాదంలో గాయాల పాలైన వారికి నష్టపరిహారం అందజేసి ఆ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలియజేశారు. వంగలపూడి అనితకు ఫేస్‌బుక్‌లో 1 లక్షా 25 వేల మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో కూడా లక్షకు పైగానే ఫాలోవర్లు ఉన్నారు. ఒక ఏపీహోమ్మినిస్టర్ ఎలా చేస్తారు అనేది తెలియాలంటే ఈమె సోషల్ మీడియా అకౌంట్లో ఏదో ఒకటి ఫాలో కావచ్చు.

ఈ ప్రభుత్వం ఎలా నడుస్తుందో అవగాహన పెంచుకోవడానికి అనిత అకౌంట్ స్టైల్ చెక్ చేస్తే సరిపోతుంది. అంత బాగా ఆమె ప్రతి దానిని షేర్ చేస్తున్నారు అలాగే రాష్ట్రంలో జరిగే ప్రతి విషయంపై స్పందిస్తున్నారు. అన్యాయాలను, అక్రమాలను నిలదీసి అడగడమే కాకుండా క్రైమ్ చేసిన వారికి తగిన శిక్ష పడేలాగా కూడా ఆమె చేస్తున్నారు.



**అమ్మా... మమ్మల్ని చల్లగా చూడమ్మ..**

బెల్లంకొండ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి బోణాల పండుగకి హాజరై అమ్మవారి ఆశీర్వచనాలు తీసుకున్నపెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్, భాష్యం లావణ్య.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 26, ఆగస్టు 2024






## శ్రావణ మంగళవారం నోములు 27న ముగించుకోవాలి!

- **జ్యోతిష్యశ్రీ భోగాపురపు వాయునందనశర్మ**

విజయనగరం,మహానాడు:



ఈ క్రోధి నామ సంవత్సరంలో శ్రావణమాసం ఆగస్టు 5 సోమవారంతో ప్రారంభమై సెప్టెంబర్ 3 మంగళవారంతో ముగియనున్నది. అయితే శ్రావణ మంగళవారం నోములు నొచ్చుకునే చాలా మంది మహిళామణులు ఆగస్టు 27 నాడు ఆఖరి మంగళవారమా? లేకా సెప్టెంబర్ 3 ఆఖరి మంగళవారమా? అన్న ధర్మ సందేహం వచ్చినందున దీనికి జ్యోతిష్యశ్రీ భోగాపురపు వాయునందన శర్మ పూర్తి వివరణ ఇచ్చారు.

ఈనెల 27 శ్రావణ మంగళవారం నోములకు చివరి తేదీ అని స్పష్టం చేశారు. పిత్రుతిథి అయిన అమావాస్యనాడు గృహస్తు ధర్మంలో ఉన్నవారికి నోములు, వ్రతాలు ఇత్యాది ధార్మిక కార్యక్రమాలు చేయరాదని ధర్మసింధు, నిర్ణయ సింధు వంటి గ్రంధాలలో తెలియజేశారని పేర్కొన్నారు. ఈ శ్రావణ మాసం 27వ తేదీ మంగళవారంనాడే చివరిమంగళవారంగా భావించి మంగళవారం నోములు ముగించుకోవడం ధర్మ శాస్త్రమని వాయునందన శర్మ తెలియజేశారు.

## భారతదేశంలో ప్రతిభకు గౌరవం లేదు

- **'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో మాట్లాడిన రాహుల్**

ప్రయాగ్‌రాజ్,మహానాడు:

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ



సందర్భంగా రాయ్‌బరేలీలో చెప్పులు కుట్టే వ్యక్తిని కలిసిన అనుభవాన్ని పంచుకున్నారు. "అతను చాలా తేలికగా చేసేది నేను 2 సంవత్సరాలైనా చేయలేను. ఇప్పటికీ చెప్పులు కుట్టే వాడిని ఎవరూ గౌరవించరని అతను నాకు చెప్పారు.

భారతదేశంలో ప్రతిభకు గౌరవం లేదు" అని రాహుల్ తెలిపారు. రాహుల్ జూలైలో చెప్పులు కుట్టే వ్యక్తిని కలిసిన విషయం తెలిసిందే.





## చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం

- **విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలు**
- **మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది**
- **హరే కృష్ణ హెరిటేజ్ టవర్ శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మహానాడు:

జీవితంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నా జన్మ సుకృతం. కాంక్రీట్ జంగిల్ లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించేందుకు ఇక్కడ హెరిటేజ్ టవర్ నిర్మిచడం గొప్ప విషయం.

ఈ టవర్ 430 అడుగుల ఎత్తు నిర్మితం కావడం రాష్ట్రానికి గర్వకారణం. 36 లేదా 40 నెలల్లో ఈ టవర్ నిర్మణం పూర్తి అవుతుంది. అది మళ్లీ మనమే ప్రారంభించుకుందాం. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప సందర్భం. వందేళ్ల క్రితమే హైదరాబాద్ ను నిజాం లేక్ సిటీగా అభివృద్ధి చేశారు. కోట్లాది మంది దాహార్తిని తీర్చే చెరువుల పరిధిలో విలాసాల కోసం కొందరు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. నగరానికి తాగునీరు అందించే గండిపేట్, హిమాయత్ సాగర్ లోకి ఫామ్ హౌస్ ల నుంచి



వ్యర్థజలాలు వదులుతున్నారు. వీటిని ఇలాగే వదిలేస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి వ్యర్థమే. అందుకే హైడ్రా ద్వారా చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం.

కురుక్షేత్ర యుద్ధం సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్పూర్తితో.. చెరువుల ఆక్రమనలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తుంది. ఇది రాజకీయాల కోసం, రాజకీయ కక్షల కోసం చేపట్టిన కార్యక్రమం కాదు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం.

ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా చెరువుల ఆక్రమణదారుల భరతం పడతాం. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది. విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్, క్యాన్సర్ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ ను సహకారం కోరుతున్నాం. ఇందుకోసం ప్రభుత్వం వైపు నుంచి మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం.

### జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనేదే

## శ్రీకృష్ణ పరమాత్మని సందేశం

- **కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ, స్థితప్రజ్ఞతతో ముందుకు సాగాలి**
- **ద్వాపరయుగమైనా, కలియుగమైనా, సర్వకాలాల్లోనూ శ్రీకృష్ణుడు చూపిన బాట సదా ఆచరణీయం**
- **సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణ పరమాత్మని కార్యాచరణ, తాత్వికత దారి చూపిస్తాయి**
- **శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్,మహానాడు:

జీవన గమనంలో ఎన్ని సమస్యలు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్మని జీవితం మనకు అందిస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శ్రీకృష్ణాష్టమి (ఆగస్టు 26)ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీకృష్ణుడు తన జీవితంలోని పలు దశల్లో ప్రదర్శించిన లీలలు, మహిమలు భక్తులను పరవశింపచేస్తాయని మంత్రి సురేఖ అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహెూన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని మంత్రి తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలకు మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన భాండాగారమని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యం, స్థితప్రజ్ఞతతో ముందుకు సాగడానికి కావాల్సిన ప్రేరణను గీత అందిస్తుందని మంత్రి సురేఖ తెలిపారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అనే శ్రీకృష్ణుని సందేశమే నేటి పాలక వ్యవస్థలకు మార్గనిర్దేశనం చేసిందని అన్నారు. శ్రీకృష్ణుని జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించే ఉట్ల పండుగ జీవితాన్ని ఆటపాటలతో ఆనందమయం చేసుకోవాలని తెలియ చెప్తుందని మంత్రి తెలిపారు. సమస్యల వలయంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణుని తాత్వికత సరైన దారిని చూపుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## వరలక్ష్మి టిఫిన్స్ యజమాని ప్రభాకర్ రెడ్డి అరెస్ట్

హైదరాబాద్,మహానాడు:

వరలక్ష్మి టిఫిన్స్ యజమాని ప్రభాకర్ రెడ్డిని గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. అనురాధ, మహేశ్వరి అనే ఇద్దరు అమ్మాయిలపై అత్యాచారం కేసులో ప్రభాకర్ రెడ్డిని గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెళ్లి పేరుతో ప్రభాకర్ రెడ్డి మోసం చేశాడంటూ అనురాధ, మహేశ్వరి జనవరిలో ఫిర్యాదు చేశారు. తమపై అత్యాచారం చేసి మోసం చేశాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు అనురాధ, మహేశ్వరి. దీంతో ప్రభాకర్ రెడ్డిపై 417, 420, 354 కింద కేసులు నమోదు చేశారు గచ్చిబౌలి పోలీసులు. కాగా గతంలో కూడా డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యాడు ప్రభాకర్ రెడ్డి.

## విజయవాడలో 'మంకీ పాక్స్' కలకలం

విజయవాడ, మహానాడు:

విజయవాడలో మంకీ పాక్స్ కలకలం రేగింది. ఓ చిన్నారికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు.



దుబాయి నుంచి వచ్చిన కుటుంబంలోని చిన్నారి శరీరంపై దద్దుర్లు రావడంతో మంకీ పాక్స్ కేసుగా వైద్యులు భావిస్తున్నారు. విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో చిన్నారికి చికిత్స చేస్తున్నారు. కుటుంబం మొత్తాన్ని అధికారులు ఐసోలేషన్‌లో ఉంచారు. చిన్నారి నమూనాలను సేకరించి పుణె ల్యాబ్‌కు పంపించారు.

## ప్రపంచాన్ని గెలిచిన ఎర్రంశెట్టి సిస్టర్స్

- **టైక్వాండోలో బంగారం,వెండి మోత మోగించిన ఎర్రం శెట్టి సిస్టర్స్**

విజయవాడ,మహానాడు:

ఏషియన్ టైక్వాండో ఛాంపియన్షిప్ విజేతలుగా ఇండియాకు చెందిన ఎర్రంశెట్టి శృతి బంగారు పతకం సాధించగా ఎర్రశెట్టి జశ్విత వెండి పతకం సాధించి టైక్వాండో వినీలీకాశంలో భారత దేశ జండాను ఏగరవేశారు. ఏషియన్ టైక్వాండో ఛాంపియన్ షిప్ 2024 టైక్వాండో పోటీలను మూడు రోజులపాటు విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య స్టేడియంలో నిర్వహించారు.

ఈ పోటీలలో 13సంవత్సరాల బి కేటగిరీలో బాలికల విభాగంలో 45 కేజీలు విభాగంలో విజయవాడ కు చెందిన ఎర్రం శెట్టి శృతి గోల్డ్ మెడల్,ఎర్రం శెట్టి జశ్విత సిల్వర్ మెడల్ సాధించారం. అనంతరం ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ డాన్ డెల్టాన్ చేతుల మీదుగా మెడల్స్ స్వీకరించారు.

ఎర్రం శెట్టి సిస్టర్స్ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం పట్ల టైక్వాండో కార్యదర్శి డివివి ప్రసాద్ అభినందించారు. అనంతరం ఇంటర్నేషనల్ టైక్వాండో ఇండియా గ్రాండ్ మాస్టర్ బి.వి.రమణయ్య ఈ చిన్నారుల ఇద్దరినీ అభినందించారు. ఎర్రం శెట్టి సిస్టర్స్ తండ్రి న్యాయవాది రాజా కూడ గతంలో టైక్వాండోలో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం గమనార్హం.

## దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో వర్షాలు

- **ఐఎండీ హెచ్చరిక**

న్యూఢిల్లీ,మహానాడు: దేశవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరికొద్ది రోజులపాటు 20 రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ నెల 28 వరకు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు దంచి కొడుతున్నాయి.



గుంటూరు, మహానాడు: ట్రైనింగ్ స్కూల్ లాలాపేటలో ఆదివారం జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని సందర్శించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి. ఈ సందర్భంగా దాతలను అభినందించి, పండ్లు, పండ్ల రసాలను పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యేలు పార్టీ మారితే పదవిని రద్దు చేయాలి

- **కాంగ్రెస్‌తో ఐక్యత ఉన్నా సమస్యలపై పోరాటం**
- **హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

హనుమకొండ,మహానాడు:

ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు పార్టీ మారితే చట్టంలో ఉన్న లొసుగులతో అనర్హత విషయం ఏళ్ల తరబడి నానుతున్నదని, పార్టీ మారితే వెంటనే పదవి రద్దు చేయాలన్నారు.

అలాగే నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు క్రిమినల్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అస్థిత్వ పోరాటం చేస్తున్నదని, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపుల వల్ల గతంలో నష్ట పోయినందున కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని ప్రోత్సాహించవద్దన్నారు. ఇటీవల అసెంబ్లీలో సరైన విధంగా చర్చలు జరుగడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం వాగ్వివాదానికే సమయం సరిపోతున్నదని అన్నారు.

రెండు పార్టీలు నిర్మాణ పద్ధతులలో మాట్లాడకుండా గందరగోళం సృష్టించి సమయం వృదా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని సకాలంలో నెరవేర్చే దిశగా సాగాలన్నారు.

నేటికి ఫీజు రీఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, గ్రామ పంచాయతీలలో పనులకు పెండింగు బిల్లులు తదితర సుమారు 70వేల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని, అలాగే సాకులు చెప్పకుండా అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, ప్రభుత్వం రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలలో రూ. 18,540 కోట్లు



మాత్రమే మాఫీ చేశారని అన్నారు.

రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో సామాన్యుల ఇండ్లు కూలగొట్టడం సరికాదని, దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, హైడ్రా వలన పేదలకు నష్టం జరుగకుండా చూడాలని కోరారు.

కాగా హనుమకొండలో మూడు రోజుల పాటు జరిగిన పార్టీ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో నిర్మాణ పరంగా చర్చలు జరిగాయని,ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో ఒకవైపు ఐక్యంగా ఉంటూనే మరోవైపు సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. తాము స్వతహాగా బలపడుతూనే అవసరం అయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు.

ఇటీవల కాలంలో కమ్యూనిస్టులు లేని లోటును ప్రజలు గుర్తిస్తున్నారని, అసెంబ్లీలో ఒక్కరం ఉన్నా సమస్యలపై గళం ఎత్తుతున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పనిచేస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ 2న అధిక ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే ధర్నాలలో పాల్గొంటామన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు.

ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్. బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్ మియా,ఎన్.అశోక్ స్టాలిన్,మంద సదాలక్ష్మి, నాయకులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి,కె.వెంకటరమణ, యేషబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 26, ఆగస్టు 2024






## గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతాం

● గచ్చిబౌలి స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ స్థాయికి చేరుకోలేకపోయింది. క్రీడలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోంది. తెలంగాణ యువతను క్రీడల వైపు మళ్లించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

క్రీడలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ వేదికగా మాట ఇస్తున్నా. గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్ గా తీర్చిదిద్దుతాం. ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే అకడమిక్ ఇయర్‌లో ప్రారంభించబోతున్నాం. అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను తీసుకొచ్చి క్రీడలకు శిక్షణ అందిస్తాం. ఒలింపిక్స్ ను హైదరాబాద్‌లో నిర్వహించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో మన స్టేడియంలను తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రికి తెలిపాం. దేశంలోనే క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం.




## లక్ష్యాన్ని సాధించేందుకు నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలి

● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగులు నిజాయితీ, అంకితభావంతో పని చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండాపారదర్శకంగా సేవలు అందించాలని కోరారు. అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, అద్దె వాహనాల ఛార్జీలు మొదలైన వాటికి అవసరమైన బడ్జెట్ అవసరాలను త్వరలో క్లియర్ చేస్తామని ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

రిజిస్ట్రేషన్ శాఖకు శాశ్వత ప్రభుత్వ భవనాల ఆవశ్యకతను మంత్రి ప్రస్తావిస్తూ, త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తున్నామని, దీని కింద అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రెండేళ్లలో ప్రభుత్వ భవనాల్లో పనిచేయడం ప్రారంభిస్తాయన్నారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న బెస్ట్ ప్రాక్టీసులను మన రాష్ట్రంలో కూడా పాటించేలా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించేందుకు వీలుగా కొత్త టెక్నాలజీలను అవలంబించాల్సిన అవసరాన్ని కూడా తెలిపారు.

ప్రభుత్వ కార్యదర్శి, స్టాంపులు రిజిస్ట్రేషన్ల కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి రిజిస్ట్రేషన్ శాఖ పనితీరు గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు. 2014లో రూ.2,746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గతేడాది 14,588 కోట్లకు చేరుకుందని తెలిపారు. మంత్రి మార్గదర్శకత్వంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు సజావుగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వార్షిక నివేదికను కూడా మంత్రి విడుదల చేశారు. రెవెన్యూ సమీకరణ, శాఖ పనితీరు, శాఖకు సొంత భవనాలు, డిపార్ట్మెంట్ బడ్జెట్ ఆవశ్యకత మొదలైన వాటిపై శాఖ సీనియర్ అధికారులు తమ అభిప్రాయాలను అందించారు. ఈ సమావేశంలో అదనపు ఐజీలు, డీఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### సమిష్టి కృషితోనే తెలంగాణలో

## బీజేపీ బలోపేతం

● మంత్రి సత్యకుమార్

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బలోపేతం, రాబోవు ఎన్నికల్లో పార్టీని సొంతంగా అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.



హైదరాబాద్‌లో ఆదివారం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సోలంకీ శ్రీనివాస్ స్వగృహంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన వీక్షించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ.. బూత్ స్థాయిలో బీజేపీని పటిష్ఠం చేయడం కోసం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలన్నారు. ప్రధాని మోదీ నేతృతంలో దేశం వేగంగా పురోగమిస్తోందని, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా త్వరలోనే మారనుందన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కలలను సాకారం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ తెలుగు భాషా ప్రాశస్త్యం, ప్రాముఖ్యతను పొగడటం, తెలుగులో తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం అభినందనీయమన్నారు. దేశ ప్రగతి పథంలో సాధించిన విజయాల్లో కొన్నింటి గురించి ప్రధాని ప్రస్తావించారని, అంతరిక్ష రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, వాటిని వినియోగించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

ప్రధాని చెప్పిన విషయాలను, సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులను సత్యకుమార్ యాదవ్ కోరారు.

## దారుణం!

● వైద్యురాలి నిర్లక్ష్యంతో రాలిన శిశువు

నల్గొండ, మహానాడు:

నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం జరిగింది. ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ పై వైద్యురాలు దాష్టీకం ప్రదర్శించింది. మాడ్గులపల్లి మండలం, గ్యారకుంట పాలెంకు చెందిన గర్భిణీ చెరుకుపల్లి శ్రీలత నెలలు నిండడంతో ఆస్పత్రికి వచ్చింది. అయితే, అక్కడి వైద్యురాలు నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేయడంతో పండంటి శిశువు మృతి చెందిందని బాధితులు ఆరోపిస్తున్నారు.

శ్రీలత గురువారం రాత్రి కుర్చీలో కూర్చొని డెలివరీ అయిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. అయినా.. వైద్యురాలిలో కనికరం కనిపించలేదని వారంతా కన్నీళ్ళ పర్యంతమయ్యారు. ఘటన పై అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర ఆస్పత్రిని సందర్శించి, వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉన్నతాధికారుల మందలింపుతో ఆమెను




నిన్నటి నుండి వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

వైద్యురాలు, సిబ్బంది వైఖరితో భయపడి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళిపోతుండగా మందలించి ఆపరేషన్ చేస్తామని నమ్మించారని, తాము ఊహించినట్టే ఆపరేషన్ చేసి శిశువును చంపారని శ్రీలత కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు.





## బీజేపీ సభ్యత్వ నమోదు పండుగలా జరగాలి

● కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తా...
● అత్యధిక మందికి సభ్యత్వం ఇచ్చేలా కృషి
● ప్రతీ కార్యకర్తకు బీమా సౌకర్యం
● విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

గొల్లపూడి, మహానాడు:

భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో జరగాలని, అలాగే ఎన్టీఆర్ జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు అయ్యే విధంగా బాధ్యత వహిస్తానని మాజీ కేంద్ర మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం దేశ వ్యాప్తంగా ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సభ(కార్యశాల) కార్యక్రమం ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాల్, మహేంద్ర నగర్, గొల్లపూడిలో ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రధాని నరేంద్ర మోదిగారి మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రారంభమైనది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుజనా చౌదరి మాట్లాడుతూ

కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తామని, అలాగే బిజెపి సభ్యత్వం తీసుకున్న వారికి బీమా పాలసీ వచ్చే విధంగా చేస్తామని ఆయన వివరించారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అయిన బీజేపీకి గతంలో దేశ వ్యాప్తంగా 18 కోట్ల సభ్యత్వాలు ఉన్నాయని, రాష్ట్రంలో 37 లక్షల సభ్యత్వాలు ఉన్నాయని, అలాగే గతంలో ఎన్టీఆర్ జిల్లాలో లక్షా యాభై వేల సభ్యత్వాలు అయ్యాయని ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయత్వంలో 60 లక్షల సభ్యత్వాలు, అలాగే ఎన్టీఆర్ జిల్లాలో రెండు లక్షల యాభై వేల సభ్యత్వాల లక్ష్యంగా



పనిచేస్తామని చెప్పారు. సెప్టెంబర్ 1వ తారీఖున ప్రధాని నరేంద్ర మోదీ మొదటి సభ్యత్వం స్వీకరించి కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభిస్తారని, అలాగే సెప్టెంబర్ 2 వతారాఖున రాష్ట్రంలో పురందేశ్వరి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అలాగే బీజేపీ జిల్లాలో సెప్టెంబర్ 3 తారీఖున సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అటల్ సభ్యత్వ నమోదు సంబరాలుగా నిర్వహిస్తామని, ఆయన వివరించారు.

ముఖ్య అతిథులుగా బీజేపీ స్టేట్ మీడియా ఇన్ ఛార్జ్ శ్రీ పాతూరి నాగభూషణం, వారధి ప్రోగ్రాం ఇన్‌చార్జి కిలారు దిలీప్, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాస రాజు, పార్టీ అధికార ప్రతినిధి యామిని శర్మ, సీనియర్ నాయకులు పైలా సోమి నాయుడు, బబ్బూరి శ్రీరామ్, శ్రీధర్, సుబ్బయ్య, భగవాన్, ఆర్ముగం, రఘురామ్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు

● జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి

రాజోలు, మహానాడు:

అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి మన టిడిపి యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను వివిధ సోషల్ మీడియా యాప్‌లలో గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతినిధులు చాగంటి స్వామి, కడలి రమేష్, కుంచె గంగాజలం, బోళ్ల రాజేష్, బందెల పద్మ, జిల్లెల్ల బాబూ ప్రసాద్, పమ్మి దుర్గాప్రసాద్, దేవళ్ళ ఉదయ్ శ్రీనివాస్, అరుమిల్లి వెంకటకృష్ణ చౌదరి లకు చంద్రబాబు నాయుడు, లోకేష్ అభినందిస్తూ ప్రశంసా పత్రాలు పంపారు.

వీటిని ఆదివారం కొత్తపేటలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా వారి స్వగృహం వారికి అందజేశారు. ఈ



కార్యక్రమం లో కేతా శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, చిట్టూరి సంతోష్, బందెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

● 2026 నాటికి పునరాభివృద్ధి పనులు పూర్తి
● కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్

సికింద్రాబాద్,మహానాడు:

శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునిక రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్ద తున్నామని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ పేర్కొన్నారు. సుమారు రూ. 700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను 2026 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఇప్పటివరకు 27 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు.

శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్





కుమార్ జైన్, తదితర రైల్వే అధికారులతో కలిసి రవ్‌నీత్ సింగ్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను సందర్శించి పునరాభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ, దక్షిణమధ్య రైల్వే పరిధిలో రూ.5,000 కోట్లకు పైగా అంచనా వ్యయంతో 119 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లా డుతూ, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టషన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా..రైల్ నిలయంలో శనివారం కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్‌తో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 26, ఆగస్టు 2024

# ఆది ప్రణవస్వరూపం.. ఈ నల్లనయ్య

- **జూనంచుండూరు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు**

**గుంటూరు,మహానాడు:** ....నల్లనయ్యకు జన్మాష్టమి సంబరాలు,తర తరాల దేవుడిగా వెలుగొందుతున్న ఈ సమ్మోహన వేణుగోపాలుడు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం ఈ కన్నయ్య.



నల్లని సాలగ్రామ శిలా రూపంలో “ఓం కార భంగిమ” ఈయన రూపం. 1500 వందల ఏళ్ల చరిత్ర కలిగి, భక్తుల కోర్కెలు తీర్చే తరగని పెన్నిధి. అటు బాదామి చాళిక్యుల నుంచి ఇటు రెడ్డిరాజుల కోటకు పెన్నిధిగా నిలిచిన ప్రత్యక్ష దైవం. రెడ్డిరాజుల ఆస్థాన నర్తకీమణి “లకుమాదేవి”కి ఆరాధ్యదైవం. ఆమె ప్రతీ పౌర్ణమి రోజున స్వామివారి ఆస్థాన మండపంలో నాట్య నివేదన చేసేదని ప్రతీతి.

గుంటూరు రూరల్ మండలం జూనంచుండూరు గ్రామంలో వేంచేసిన ప్రాచీన సమ్మోహన వేణుగోపాల స్వామివారి దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు దేవాదాయ ధర్మదాయ శాఖ, గ్రామస్తులు, భక్తుల సహకారంతో వైభవోపేతంగా జరుపుతున్నట్లు ఆలయ ప్రధానార్చకులు రామశేషాచార్యులు తెలిపారు. అత్యంత పురాతనమైన ఈ దేవాలయంలో సమ్మోహనమైన రూపంలో స్వామి భక్తులకు కన్నుల విందుగా దర్శనమిస్తారు. వైఖానస సంప్రదాయంలో స్వామివారికి ఇక్కడ



నిత్యార్చనలు, కల్యాణ, పూజాదికాలు జరుగుతుండటం గమనార్హం. ఈ ఆలయంలో స్వామివారి ముగ్ధ మనోహర రూపం “ఆది ప్రణవ రూపం”స్వామివారి చేతిలో పిల్లన గ్రోవి అభయ హస్తంలో ఉండటం ఇక్కడి ప్రత్యేకత.

విగ్రహ పైభాగంలో ఒకప్రక్క దశావతారాలు,మరోపక్క సప్తఋషులు,పాదాల చెంత ఇరువైపులా రుక్మిణి, సత్యభామలు గోవులతో కలసి ఉండటం మరో ప్రత్యేకత. వీటన్నింటినీ కలిపి ఒకే విగ్రహంలో ప్రణవ రూపంగా ఏకశిలలోని నల్లనయ్య భక్తులను మంత్రముగ్ధులను చేస్తారు.


స్వామివారి ఘనచరిత్ర నేటికి మద్రాస్ అడయార్ లైబ్రరీలో నిక్షిప్తమై ఉండటం, దానిపై పలువురు ఔత్సాహికులు “జూనంచుండూరు నల్లనయ్య” చరిత్ర పుస్తక రూపంలోకి తీసుకురావటం విశేషం.

# ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**తన సొంత డబ్బులతో నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సందర్శించారు. అభ్యర్థులతో శిక్షణ ఎలా ఉంది అంటూ చర్చించారు. శిక్షణ తీసుకున్న అభ్యర్థులు డీఎస్సీ పరీక్షను బాగా రాసి ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.**

# శ్రీకృష్ణ జన్మాష్టమి



శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు దేవకి ఎనిమిదో గర్భంగా శ్రీ కృష్ణుడు ద్వాపర కలియుగ సంధికాలమందు శుక్ల సంవత్సరంలో శ్రావణమాసంలో బహుళ పక్షంలో రోహిణీ నక్షత్రముతో కూడిన అష్టమి నాడు అర్ధరాత్రి సమయాన కంసుడు చెరసాలలో జన్మించాడు.

చాంద్రమాన పంచాగం ప్రకారం శ్రావణ బహుళ అష్టమి తిథి. ఇదే రోజు రోహిణి నక్షత్రము కొద్ది సేపు చంద్రా యుక్తమై ఉంటుంది. శ్రావణ కృష్ణ బహుళ అష్టమి కృష్ణాష్టమి పర్వమై ఉంది. కృష్ణుని జన్మ దినోత్సవ సందర్భమైన పండుగ కాబట్టి దీనిని జన్మాష్టమి అని కూడా అంటారు. కృష్ణుడు చిన్నతనంలో గోకులంలో పెరిగాడు కాబట్టి గోకులాష్టమి అయింది. కృష్ణజయంతి, శ్రీ జయంతి అనికూడా పిలువ బడుతోంది.

కృష్ణాష్టమిని నిర్ణయించేటప్పుడు కొందరు తిథికి ప్రాముఖ్యత ఇస్తే మరికొందరు నక్షత్రానికి ప్రాధాన్యత ఇస్తారు. తిథి మాత్రమే ఉంటే క్షిష్ణాష్టమిగానూ నక్షత్రం కూడా కలిసి వస్తే శ్రీకృష్ణజయంతిగానూ వ్యవయరించాలని ధర్మ శాస్త్రగ్రంథాలు చెబుతున్నాయి. తిథీ నక్షత్రం కలిసి వచ్చి ఆ రోజు సోమవారం గానీ బుధవారం గానీ అయితే మరీ ప్రసస్తమని ధర్మసింధు గ్రంథం ద్వారా తెలుస్తోంది.

కృష్ణాష్టమి నాడు అభ్యంగన స్నానమాచరించాలి. తులసీ దళాలు వేసిన నీటితో ఆచమించాలి. ఆరోజు ఉపవాస ముండాలి. సాయంత్రం గృహమధ్యమున గోమయంతో అలికి రంగవల్లి తీర్చాలి. దానిమీద బియ్యం పోసి మంటపం ఏర్పరచి నూతన కుంభం ఉంచాలి. ఆ కొత్త కుండను గంధపుష్పాక్షతలచే అలంకరించాలి. దానికి వస్త్రం చుట్టాలి. ఆ కలశం మీద బాలకృష్ణ ప్రతిమ ప్రతిష్టించాలి.

ముందుగా దేవకీదేవి ప్రార్థనం, తర్వాత కృష్ణప్రార్థన. వేయించిన మినపపిండితో పంచదార కలిపి నైవేద్యం చేసి దేవకీదేవికి నివేదనం చేయాలి. కొన్ని ప్రాంతాలలో దీనిలో శొంఠి కూడా కలుపుతారు.

అర్ధరాత్రి వరకు పూజ, పాలు, పెరుగు, వెన్న కృష్ణునికి నైవేద్యం. చంద్రోదయ సమయాన బయటికి వెళ్ళిఅక్కడ అలంకృతమైన భూమిలో ఫలపుష్పచందన సంయుక్తమైన శంఖంచేత నీటిని తీసుకుని చంద్రునికి అర్ఘ్యం ఇవ్వాలి. కృష్ణాష్టమినాడు వెండితో తయారుచేసిన చంద్రుడి ప్రతిబింబానికి పూజాదికాలతో ఆర్ఘ్యం ఇస్తే మనసున తలచిన కోరికలు నెరవేరుతాయని మన పూర్వీకుల నమ్మకం. తర్వాత శంఖం చేత నారికేళోదకం గ్రహించి కృష్ణుడికి అర్ఘ్యమివ్వాలి. ఆ రాత్రిభగవంతుని కథలతో జాగరణం, మరునాడు భోజనం చేయాలి. ఉపవాసం, పూజ, జాగరణలు నిర్వహించాలి.

అదంతా సాధ్యం కాని వారు కనీసం శ్రీ క్రిష్ణుని ప్రతిమ లేదా పటానికి షోడశోపచార పూజ చేసి కృష్ణునికి ఇష్టమైన పాలు, పెరుగు, వెన్న, మీగడలు నివేదించాలి. దొరికితే పొన్న పూలు తెచ్చి పూజ చేయాలి. ప్రసవం రోజులలో తయారు చేసే కట్టెకారం కృష్ణుని ప్రసవించిన ఈ రోజున ప్రసాదంగా స్వీకరించడం ఉంది. మాతృ హృదయాల్లో మమతను పెంపొందించే పండుగ ఇది.

శ్రీ కృష్ణుని బాల్యచేష్టలను జ్ఞప్తికి తెచ్చి ఆ చేష్టలను పూజా భాజనం చేసే పర్వదినమిది. పాపపుణ్యాల వాసనేలేని బ్రహ్మ స్వరూపపు బాలలలో ద్యోతకమయ్యే దివ్యత్వాన్ని తేటపరచే కార్యకలాపం గల పండుగ కృష్ణాష్టమి. కృష్ణుడు ఇంటిలోకి వస్తున్నట్లుగా కృష్ణపాదాలు చిత్రిస్తారు.కృష్ణుని బాల్య సంబంధమైన పర్వం కాబట్టి అతని బాల్యక్రీడలయిన ఉట్లమీది పాలు, పెరుగు, వెన్న దొంగిలించుటను అను కరించే, జ్ఞప్తికి తెచ్చే ఉట్ల సంబరాన్ని జరుపుతారు.

గోపికల వస్త్రాలను దొంగిలించినప్పుడు చిన్నికృష్ణుడు ఎక్కికూర్చున్నది పొన్నచెట్టు కాబట్టి ఈ ఉత్సవం. పొన్న పూలంటే ఆ కృష్ణునినికి ఇష్టమని ఆ పూలతో పూజచేస్తారు. దీనినే “పొంనమాను సేవ” అని అంటారు. తిరుమల శ్రీవారి ఆలయంలో స్వామికి కృష్ణాష్టమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

వెంకటేశ్వరుడిని ప్రత్యేకంగా కొలువుదీర్చుతారు. దాన్ని ‘గోకులాష్టమీ ఆస్థానం’గా వ్యవహరిస్తారు. సర్వభూపాల వాహనంపై స్వామి వారిని తిరుమల మాడవీధుల్లో ఘనంగా ఊరేగించి ఆ గోకులాష్టమి ఆస్థానానికి తీసుకు వస్తారు. పండితులు భాగవతంలోని ఘట్టాలను శ్రావ్యంగా చదివి భక్తులకు వినిపిస్తుండగా మరోవైపు ఉత్సాహ భరితంగా ‘ఉట్ల పండగ’ జరుగుతుంది. దీన్ని శిక్యోత్సవం’గా వ్యవహరిస్తారు.

మధుర, ద్వారక, బృందావనం, ఉడిపి, పూరీ, గురువాయూరు తదితర క్షేత్రాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. యాదుకుల భూషణుడు అర్ధరాత్రి పుట్టాడు కాబట్టి ఆ సమయంలో చిన్నికృష్ణుడి విగ్రహానికి మంగల స్నానం చేయించి పట్టుదట్టీ కట్టి, సందేట తాయత్తులూ, సరిమువ్వగజ్జెలూ బంగారు మొలతాడుతో ముద్దుకృష్ణుడిగా అలంకరిస్తారు. అనంతరం ఊయలసేవ, పవళింపు పూజలు అయిన తరువాత స్వామి ప్రసాదంతో ఉపవాసం ముగిస్తారు.

**వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనం**
**దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుం**

# మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

**మూలగూడెం,మహానాడు:** రావులపాలెం దగ్గర మూలగూడెం నిరుపేద కుటుంబానికి చెందిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న అఖిల్ అనే చిన్నారికి వైద్యం నిమిత్తం 24 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పగా మంత్రి సుభాష్ వద్దకు వచ్చి బాబుని బ్రతికించమని ప్రాధేయపడగా వెంటనే స్పందించి... వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని ఆసుపత్రి వైద్యులతోనూ మాట్లాడి సుభాష్ స్నేహితులతో మాట్లాడి కొంత విరాళాల రూపంలో సేకరించి మిగిలిన మొత్తాన్ని మంత్రి సుభాష్ అందించారు తెలంగాణ ప్రభుత్వంతో కూడా మాట్లాడారు ఇది తెలిసిన డాక్టర్లు కూడా వారి వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి బాబుకు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ చేయించి బాబుకి ప్రాణం పోశారు.







# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటాడుకున్న జగన్

- **రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత**
- **కేజీబీవీ, ఎంజేపీ స్కూళ్లను సందర్శించిన మంత్రి**
- **టీడీపీ హయాంలోనే విద్యా ప్రగతి**
- **భవనాలకు రంగులు, సొంత పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకోవడం తప్ప జగన్ చేసిందేమీ లేదు**
- **ఆకట్టుకున్న విద్యార్థుల డ్రమ్స్ వాయిద్యం**

**సత్యసాయి జిల్లా పెనుకొండ,మహానాడు:** మీకు ఏ అవసరం వచ్చినా... ఏం కావాలన్నా... నాకు ఒక్క కాల్ చేస్తే మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని రొద్ద మండలంలోని MJP, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులకు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత భరోసా ఇచ్చారు. గడిచిన అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటాలాడుకుందని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వాలు నిర్మించిన భవనాలే నేటికీ ఉన్నాయని అన్నారు.



ఆదివారం రొద్ద మండలంలోని కేజీబీవీ స్కూలు, కళాశాల, ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మంత్రి మాట్లాడారు. రొద్దంలో MJP, కేజీబీవీ,బాలికల జూనియర్ కళాశాల విద్యాలయాన్ని టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసి, భవన నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థత వల్ల కేజేబీవీ భవన నిర్మాణం నిలచి పోయిందన్నారు.

చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, తప్పనిసరి అర్ధాంతం నిలిచిపోయిన MJP భవన నిర్మాణం పూర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు. గడిచిన 5 ఏళ్లలో విద్యా రంగం నీరుగారిపోయిందన్నారు. విద్యార్థుల భవి ష్యత్తుతో జగన్ ప్రభుత్వం ఆటాలాడుకుందని మండిపడ్డారు. భవనాలకు రంగులు వేయడం, బటన్ నొక్కడం, తన సొంత పత్రికలో ప్రకటనలు ఇప్పించుకోవడం తప్ప జగన్ ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు ఒరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని తమ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యిస్తోందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

**మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఒక్క కాల్ చేయండి సమస్యలు పరిష్కరిస్తా ...**

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులు, కేజీబీవీ సిబ్బంది అటెండన్స్ రిజిస్టర్లను, తరగతి గదులను, హాస్టల్ గదులను మంత్రి సవితమ్మ క్షుణ్నంగా పరిశీలించారు. కిచెన్ గదిలోకి వెళ్లి అప్పటికే వండిన ఆహార పదార్థాలను రుచి చూశారు. అక్కడున్న కూరగాయలను కూడా పరిశీలించారు. బాత్ రూమ్ లు, మరుగుదొడ్లను, నీటి సరఫరా పైప్ ల పనితీరుతో పాటు కేజీబీవీ పరిసరాలను కూడా కూడా మంత్రి సవిత పరిశీలించారు.

అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. భోజన సదుపాయం బాగుందా...టీచర్లను బాగా బోధిస్తున్నారా..? అని విద్యార్థులను అడిగారు. ఏమైనా సమస్యలుంటే చెప్పాలని మంత్రి సూచించారు. విద్యార్థినుల అడిగినట్లు... త్వరలోనే కేజీబీవీ వాల్ కాంపౌండ్‌ను నిర్మిస్తామన్నారు.

చదువుతో క్రీడల్లోనూ రాణించాలని, ఇందుకు అవసరమైన కిట్లు అందజేస్తామని విద్యార్థినులకు మంత్రి హామీ ఇచ్చారు.

**పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి ...**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపల్ కు, వైద్య సిబ్బందికి మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. ముందుగా ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ ను మంత్రి సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఒకరిద్దరు విద్యార్థులు నీరసంగా ఉండడంతో కారణమేంటని మంత్రి ఆరా తీశారు. ప్రిన్సిపల్ ను, నర్సును పిలిపించి విద్యా ర్థికి ఎప్పటికప్పుడు ట్యాబెలెట్లు ఇవ్వాలని, వైద్యులకు చూపిం చాలని మంత్రి ఆదేశించారు. మరో విద్యార్థి బలహీనంగా ఉండడంపైనా మంత్రి ఆరా తీశారు. భోజనం తింటున్నావా... సమయానికి ఆహారం పెడుతున్నారా..? అని ఆ విద్యార్థిని అడిగారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల డ్రమ్ వాయిద్యం**

రాబోయే పరీక్షల్లో పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని తెలిపారు. మన రాజధాని ఏది... మన ముఖ్యమంత్రి ఎవరు... విద్యా శాఖ మంత్రి పేరేంటి..? అని విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ సందర్శనకు వచ్చిన మంత్రి సవితకు స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు డ్రమ్స్ వాయిస్తూ, మార్చ్ ఫాస్ట్ చేశారు. మంత్రిని స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్.. ఇదేనా నీ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం?

- **జగన్ ప్రియ శిష్యుడు, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుపై రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి ఆగ్రహం**



**రంపచోడవరం,మహానాడు:**

ఎమ్మెల్సీ అనంతబాబు పలు అక్రమాలకు పాల్పడటమే కాదు, మహిళలను వేధించాడు. మహిళా ఉద్యోగులను లైంగిక ఇబ్బందులకు గురిచేశాడు. అడ్డంగా దొరికిపోయి మార్ఫింగ్ వీడియో అంటూ బుకాయిస్తున్నాడు. అనంతబాబు ఇలాంటి వాడని, ఏజెన్సీలో అందరికీ తెలుసు. ఎంతో మంది మహిళలని లైంగికంగా వేధించాడు. అనంతబాబుకు ఓ మహిళతో ఉన్న వివాహేతర సంబంధాన్ని బయట పెడతాడన్న అనుమానంతోనే నాడు దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపాడు. జగన్ మోహన్ రెడ్డి.. ఇదేనా నీ పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవం?

# ఏపీ-తెలంగాణలో భారీ వర్షాలు

**ఆంధ్రప్రదేశ్/తెలంగాణ, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ భారీలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది

వాతావరణ ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని / వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని. సముద్ర తీరం వెంబడి 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సూచించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరప్రాంతంలో అలల వేగం పెరుగుతుందని తెలిపారు. అంతర్వేది నుంచి పెరుమల్లపురం, కృష్ణా తీరంలో నాచుగుంట నుంచి పెద్ద గొల్లపాలెం వరకు అతివేగంతో అలలు వస్తాయని హెచ్చరికలు జారీ చేశారు.

నెల్లూరు తీరంలో కోరమాండల్ నుంచి వట్టూరుపాలెం వరకు పశ్చిమ గోదావరి తీర ప్రాంతం అంతటా అతివేగంతో అలలు వస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో మత్స్యకారులు



అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లొద్దని ఐఎండీ అధికారులు సూచించారు.

తెలంగాణలో రాగల రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. 14 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# ఇసుక రవాణా చార్జీలు ఖరారు

- **కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మహానాడు:**

ఉచిత ఇసుక పాలసీ విధానంలో వినియోగ దారులు రవాణా ఖర్చులు , లోడింగ్ చార్జీలు మాత్రమే చెల్లించ వలసి ఉంటుందని, ప్రభుత్వ ఖజానాకు ఇసుక సరఫరా ఎటువంటి ఆదాయ వనరు కాదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో ట్రాన్స్పోర్టులు జరిపిన చర్చల్లో రవాణా చార్జీలు ఖరారు చెయ్యడం జరిగిందని తెలి పారు. రవాణా శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఆ మేరకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

పది టైర్ల గూడ్స్ వాహనం ద్వారా 18 టన్నులకు రవాణా ఖర్చులు 10 కి మీ లోపు రూ.1620 లు , 11-20 కి మీల పరిధిలో రూ.2800లు , 21-30 కిమీల పరిధిలో రూ.4080 లు , 31-40 కి మీ ల పరిధిలో రూ.5340లు, 41 కి మీ ల . పైబడి ప్రతి కిలో మీటరు కు అదనంగా రూ.116.లు చొప్పున చెల్లింపులు జరపాల్సి ఉంటుందన్నారు.

ఆరు టైర్ల గూడ్స్ వాహనం ద్వారా 10 టన్నులకు రవాణా ఖర్చులు 10 కి మీ లోపు రూ.1000 లు , 11-20 కి మీల



పరిధిలో రూ.1800లు, 21-30కి.మీ.ల పరిధిలో రూ.2600 , 31-40 కి మీ ల పరిధిలో రూ.3200 లు, 41 కి మీ.ల . పైబడి ప్రతి కిలో మీటరు కు అదనంగా రూ.67 .లు చొప్పున చెల్లింపులు జరపాల్సి ఉంటుందన్నారు.

ట్రాక్టర్ ట్రాలీతో 4-5 టన్నులకు రవాణా ఖర్చులు 10 కి మీ లోపు రూ.600 లు , 11-20 కి మీల పరిధిలో రూ.1100 లు , 21-30 కి మీ ల పరిధిలో రూ.1600 , 31-40 కి మీ ల పరిధిలో రూ.2100 లు , 41 కి మీ ల పైబడి ప్రతి కిలో మీటరు కు అదనంగా రూ.30 లు చొప్పున చెల్లింపులు జరపాల్సి ఉంటుందన్నారు.

# ప్రతి హిందువుకు వీహెచ్‌పీ వెన్నెముక : సత్యంజీ

- **వీహెచ్‌పీ తెలుగు రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మల్ల సత్యం**
- **వైభవంగా వీహెచ్‌పీ షష్టిపూర్తి వేడుకలు ప్రారంభం**
- **ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం**

**జోగిపేట,మహానాడు:**

ప్రతి హిందువుకు విశ్వహిందూ పరిషత్ వెన్నుముక లాంటిదని విశ్వహిందూ పరిషత్ తెలుగు రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మల్ల సత్యం జి అన్నారు. వీహెచ్‌పీ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయ్యాయని.. ఈ సందర్భంగా షష్టిపూర్తి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సంగారెడ్డి జిల్లా జోగిపేటలో షష్టిపూర్తి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన



ఆత్మీయ సమ్మేళనంలో సత్యం జీ మాట్లాడారు. 1964 సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ముంబాయి సమీపంలోని సాందీపని ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ ను స్థాపించారని పేర్కొన్నారు.

RSS సెకండ్ చీఫ్ గురూజీ స్థాపించిన తమ సంఘం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని, చరిత్రలో నిలిచిపోయే అయోధ్య వంటి భారీ ఉద్యమాలు చేపట్టి, విజయం సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు. 1964 నుంచి 2024 వరకు




ఆరు దశాబ్దాల కాలంలో తమ సంస్థ హిందూ సమాజ హితం కోసం పనిచేస్తూ వస్తోందని వివరించారు. ప్రతి ప్రఖండ స్థాయిలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నిండుతోందని అయన పేర్కొన్నారు.

**వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు....**

ఈ సందర్భంగా సత్యం జి మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఈనెల 24 నుంచి సెప్టెంబర్ 1వ తారీకు వరకు వారం రోజులపాటు విశ్వహిందూ పరిషత్ షష్టి పూర్తి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలు కులాలు వర్గాలకు అతీతంగా ప్రతి హిందువు విశ్వహిందూ పరిషత్‌ను ఆదరించాలని కోరారు.

హిందువులంతా సంఘటితం కాకపోతే పెను ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్.. బంగ్లాదేశ్ కాకముందే ప్రతి హిందువు జాగృతం కావాలని ఆయన హెచ్చరించారు.

**ఆనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్. వారికి అందుతున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.**



6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024





# ‘చేతన’ సేవలు భేష్

- **బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత**

**పెనుకొండ,మహానాడు:**

సామాజిక సేవలో చేతన ఫౌండేషన్ సేవలు శ్లాఘనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. పెనుకొండలో 100 మందికి కుట్టుమిషన్లు, ట్రై సైకిళ్లు, తోపుడు బండ్లను మంత్రి సవిత చేతుల మీదుగా చేతన ఫౌండేషన్ నిర్వాహకులు అందజేశారు.

ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మంత్రి పదవి వచ్చి రెండు నెలల కావస్తున్నా కలగని ఆనందం నేడు తనకు సంతృప్తినిస్తోందన్నారు. సామాజిక సేవలో ఉన్న సంతృప్తి ఎన్ని పదవులొచ్చినా కలగదన్నారు. పెనుకొండ నియోజక వర్గంలో చేతన ఫౌండేషన్ సేవా కార్యక్రమం చేపట్టాలని కోరగానే ఆ సంస్థ చైర్మన్ రవికుమార్ అంగీకరించారన్నారు. ఆయనకు పెనుకొండ వాసుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ‘చేతన’ రవికుమార్ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. చేతన ఫౌండేషన్ దశాబ్దాల తరబడి సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా కరోనా కాలంలో ఆ సంస్థ చేపట్టిన సేవలు ఎంత పొగిడినా తక్కువేనన్నారు.

మహిళలు తమ కాళ్లు మీద తాము నిలబడేలా చేతన ఫౌండేషన్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

చేతన ఫౌండేషన్ అందిస్తున్న చేయూతను వినియోగించుకుని మహిళలు ఆర్థిక ఉన్నతి సాధించాలన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించిన నాడే ఆ కుటుంబం కూడా ఎంతో వృద్ధి చెందుతుందన్నారు. జగన్ అసమర్థత వల్ల గడిచిన 5 ఏళ్లలో అన్ని రంగాలతో పాటు విద్యా వ్యవస్థ కూడా పూర్తిగా గాడి తప్పిందన్నారు. రెండు నెలల కిందటే అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతోందన్నారు.

పెనుకొండ నియోజక వర్గంలో రెండు బీసీ హాస్టళ్లను ‘చేతన’ రవి కుమార్ దత్తత తీసుకోవాలని మంత్రి సవిత కోరారు. కుట్టు మిషన్లు ఇవ్వడమే కాకుండా లబ్ధిదారులకు మరింత నైపుణ్యం కలిగేలా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. కుట్టుమిషన్ల ద్వారా ఆదాయం పెంచుకున్న వారికి జిగ్ జాగ్ మిషన్లు కూడా అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో 20 ఏళ్ల నుంచి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులోనూ ఈ సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

అనంతరం వంద మంది లబ్ధిదారులకు కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత దంపతులను చేతన ఫౌండేషన్ నిర్వాహకులు సత్కరించారు. చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్‌ను, ఆ సంస్థ జాయింట్ సెక్రటరీ సీతా రామయ్యను, ఇతర సభ్యులను మంత్రి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,చేతన ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ ద్వారంపూడి జైలుకి వెళ్లడం ఖాయం

- **టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి**

**కాకినాడ,మహానాడు:**

ప్రశాంత కాకినాడ నగరంలో అక్రమాలు, అన్యాయాలు, భూకబ్జాలు, దోపిడీలు చేసిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి త్వరలోనే జైలుకి వెళ్ళడం ఖాయమని కాకినాడ సిటీకి చెందిన టీడీపీ నేతలు తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అరాచకాలు చేయడంతో పాటు దొంగ బియ్యం అక్రమ ఎగుమతి, గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వ్యాపారాలను చేసి ప్రోత్సహించి ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేశారంటూ వారు ద్వారంపూడిపై ధ్వజమెత్తారు.

కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీలు విలేకరులతో సమావేశం నిర్వహించి ద్వారంపూడి నాలుగు రోజుల క్రితం సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), టీడీపీ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతూ రాసిన లేఖపై వారు స్పందించారు.

ఈ సందర్భంగా వీరు, రమేష్, బాలాజీలు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు వైకాపా పాలనలో ద్వారంపూడి కాకినాడను పోర్టును ఎన్నో అక్రమాలకు కేంద్రంగా చేసుకొని తన వ్యాపారాలను కొనసాగించేవారున్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత దొంగ బియ్యం ఇతర మాదకద్రవ్యాలు ఎగుమతి కాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో అతను గగ్గోలు పెడుతున్నారని చెప్పారు.

కాకినాడ పోర్టులో అక్రమ రవాణా జరగకుండా తాము చెక్ పోస్ట్ చేయగా, కార్యక్రమాలు పోర్టులో చురుగ్గా సాగేందుకు మరో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోర్టు పేరు ప్రఖ్యాతలు



పెంచుతామన్నారు. పోర్టులో కార్మికులకు నష్టం జరుగుతుందంటూ ద్వారంపూడి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. త్వరలోనే ద్వారంపూడి అతను అరాచకాలను బహిర్గతం పరుస్తామన్నారు.

ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి తమ కార్యకర్తల ఇళ్లను కూల్చారని, టీడీపీ జిల్లా కార్యాలయంపై దాడి చేశారని, జన సైనికులను రాళ్లతో కొట్టించారని చెప్పారు. నాడు ద్వారంపూడి చేసిన అక్రమాలను ఆరోపించామని నేడు వాటిని ఆధారాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తమ నేత కొండబాబు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ వంటి వారిపై నోటు దురుసుగాను, వ్యక్తిగతంగా విమర్శించిన ద్వారంపూడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టమని చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు.

ఎన్నో అక్రమాలు చేసిన ద్వారంపూడి అతని అనుచరులను కాకినాడలో గుడ్డలు విప్పించే పరిస్థితి వస్తుందని వీరు, రమేష్, బాలాజీలు చెప్పారు. గడచిన 5 ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వ నాశనం చేసిన వైసీపీ, జగన్ ప్రభుత్వం వారి నాయకులు మూడు నెలల పాలన పూర్తి కాని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటంటూ వీరు, రమేష్, బాలాజీలు హేళన చేశారు.

# డిసెంబర్‌లో అమరావతి అమర వీరుల స్తూప నిర్మాణం

**గుంటూరు,మహానాడు:**

ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రజా రాజధాని అమరావతి అమర వీరుల స్మారక స్థూప నిర్మాణం పూర్తి చేయనున్నట్లు అమరావతి అమరవీరుల స్మారక కమిటీ కార్యదర్శి పోతుల బాలకోటయ్య తెలిపారు. ఆదివారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. చికాగోలోని ఎన్ఆర్ఐ యలమంచిలి ప్రసాద్, పలువురు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో మృతుల వివరాలు, స్థల పరిశీలన కొంత మేరకు పూర్తి చేసినట్లు చెప్పారు.

త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు అన్ని వివరాలతో స్థూప నిర్మాణ అవశ్యకతపై నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 1631 రోజులు జరిగిన చారిత్రాత్మక రాజధాని ఉద్యమంలో 272 మంది రైతులు, ఉద్యమ నాయకులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాటి ప్రభుత్వ వేధింపులకు మృతి చెందారని, వీరిలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో పాటు ఆంధ్రప్రదేశ్ కు ఏకైక రాజధానిగా అమరావతి ఉండాలని ఉద్యమానికి సహాయ, సహకారాలు అందించిన వారు కూడా ఉన్నారన్నారు.

ఇప్పటికే భూములు ఇచ్చిన గ్రామాల్లో చనిపోయిన వారి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. స్తూప నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన జరుగుతుందన్నారు. భవిష్యత్తులో



ఇదో చారిత్రాత్మక ఘటంగా ఉంటుందని, ఒక రాజధాని కొరకు భూములను త్యాగం చేసిన రైతులు, అదే రాజధాని కోసం కూడా రక్కసి నాయకుడిపై చేసిన శాంతియుత యుద్ధానికి సాక్ష్యం అవుతోందని అభిప్రాయపడ్డారు. త్వరలో ఇద్దరు ఎన్ ఆర్ ఐ లు కూడా స్తూప నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించేందుకు వస్తున్నట్లు బాలకోటయ్య వివరించారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 26, ఆగస్టు 2024

## చిల్లకల్లుకు కారులో తరలిస్తున్న ఆరు కేసుల తెలంగాణ మద్యం సీజ్

**చిల్లకల్లు,మహానాడు:**
తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ నుండి జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామమునకు మారుతి సుజుకి సియాజ్ కారులో తరలిస్తున్న ఆరు కేసుల మద్యాన్ని స్వాధీనం చేసుకోవటం జరిగింది. చిల్లకల్లు గ్రామానికి చెందిన మల్లెల అనిల్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యం ను విక్రయించుటకు మరియు ఫోన్ పే ద్వారా డబ్బులను పొందటానికి ఉపయోగిస్తున్నటువంటి ఒప్పో స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకోవటం జరిగింది. ఈ కేసులో ఇతని వెనకాల ఇతర నిందితులు ఎవరైనా ఉన్నారా అనేది తదుపరి దర్యాప్తులో తెలుస్తుందని జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు







## హామీల అమలులో ముందడుగు

● ఎమ్మెల్యే బండారు సత్యానందరావు


**కొత్తపేట,మహానాడు:**
ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలైనా కాకముందే హామీల అమలులో ముందడుగు వేస్తున్నామని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.

ఈనెల 23వ తేదీన కొత్తపేట మండలంలో జరిగిన స్వర్ణ వానపల్లి గ్రామ సభలో భాగంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చి, 24 గంటలు గడవక ముందే లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసిన ఎలక్ట్రికల్ స్కూటర్లను లబ్ధిదారుల కోరిక మేరకు ఆయన ఆదివారం నాడు ప్రారంభించారు. కొత్తపేట మండలం వాడపాలెంకి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్, సంఘం పాలెం కు చెందిన ఇళ్ల భగవాన్ లకు ఒక్కొక్కరికి రూ1.50 లక్షల విలువైన ఎలక్ట్రికల్ స్కూటర్లను అందజేయడం సంతోషకరమని ఆయన అన్నారు. గత వైసిపి పాలనకు ప్రస్తుత కూటమి పాలనకు మధ్య వైరుధ్యాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో తృమా బాబు, పల్లి భీమరావు, బండారు బుల్లి తాత, గనిశెట్టి వీరేష్, బండారు వీరరాఘవులు, పప్పులు బుజ్జి, కడియం చిన్న,చిక్కం హనుమంతు,కట్ట శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీని కరుణించిన అదృష్ట దేవత

**తుగ్గలి,మహానాడు:**
కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో విలువైన వజ్రం లభ్యమైంది. పొలం పనులు చేస్తున్న వ్యవసాయ కూలికి వజ్రం దొరికింది. అదే పనిగా వజ్రాల వేటలో ఉన్నవారికి కూడా దొరకని విలువైన వజ్రం దొరికింది. దానిని ఓ వజ్రాల వ్యాపారి 12 లక్షల రూపాయల నగదు.. 5 తులాల బంగారం ఇచ్చి మరీ కొనుగోలు చేశాడు.




## కలెక్టర్ గారూ.. నాపై విచారణ జరపండి

**నేను 50 లక్షలు తీసుకున్నానని ఎమ్మార్వో ఆరోపించారు**

**విచారించి చర్యలు తీసుకోండి**

**కలెక్టర్‌కు ఎమ్మెల్యే కొలికపూడి సంచలన లేఖ**

**తిరువూరు, మహానాడు:**
తాను రూ. 50 లక్షలు తీసుకున్నట్టు ఎమ్మార్వో ఆరోపించారని తక్షణం ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కలెక్టర్‌ను రాతపూర్వకంగా కోరారు. తిరువూరు ఎమ్మెల్యే ఎన్టీఆర్ జిల్లా


KOLIKAPUDI SRINIVASA RAO
M.L.A.
69, Tiruvuru Constituency
NTR District,
Andhra Pradesh
Mobile : 9959745625
e-mail : ksraoias1991@gmail.com

20-8-2024
Vijayawada.

To
The Collector
NTR District

Esteemed Madam

As I told You in our meeting Mr. Asayya, MRO of A.Konduru Mandal told some leaders of Communist Parties in his chamber on 19-8-2024 that I have taken a bribe of Rs 50,00000 from a Person.

Please enquire into the matter and bring out the fact recommend the Police to punish the culprit.

Thanking You

Camp Office
Flat No: 133, Dara Purnayya Township, Near Bypass Road, Tiruvuru., - 521 235.





కలెక్టర్ ని కలిసి తిరువూరు నియోజకవర్గంలో ఏ.కొండూరు మండలం ఎమ్మార్వో ఆశయ్య తనపై చేసిన ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు. కొలికపూడి రాసిన లేఖ ప్రకారం... కొద్దిరోజుల కిందట తన కార్యాలయానికి వచ్చిన సీపీఐ నాయకులతో దాదాపు గంటసేపు పిచ్చాపాటి కబుర్లు చెప్పిన ఎమ్మార్వో.. శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఒక వ్యక్తి నుండి 50 లక్షలు తీసుకున్నారని మాటల మధ్యలో చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వయంగా ఎమ్మార్వోకి ఫోన్ చేసి అడగగా, సీపీఐ నాయకులే తనకు చెప్పారని చెప్పారు. ఆ మరుసటి రోజే విజయవాడ లో కలెక్టర్ ని కలిసిన కొలికపూడి ఎమ్మార్వో మీద ఫిర్యాదు చేసి, మొత్తం విషయం మీద విచారణ చేసి, వాస్తవాలు బయటపెట్టాలని కలెక్టర్ ని కోరారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు పురందేశ్వరి సాయం

**రాజానగరం, మహానాడు:**
రాజమహేంద్రవరం జీఎస్ఎల్ ఆస్పత్రికి వంద మీటర్ల దూరంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం సంభవించింది. రాష్ట్ర పర్యటనలో భాగంగా అటువైపు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి ప్రయాణిస్తున్న దగ్గుబాటి పురందేశ్వరి రోడ్డు ప్రమాదాన్ని చూసి చలించి పోయారు. తన కారును ఆపించి బాధితురాలితో స్వయంగా మాట్లాడారు. అనంతరం జీఎస్ఎల్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని యాజమాన్యంకు ఆదేశించారు.



## ఎస్‌హెచ్‌జీ సభ్యుకు చెక్‌ల పంపిణీ

**జగ్గయ్యపేట, మహానాడు:** దేశంలోని అన్ని ఎస్‌హెచ్‌జీ సభ్యులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్షాధికారులను చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు రూ. 3 కోట్లు చొప్పున అందించారు. అందులో భాగంగా




ఎన్టీఆర్ జిల్లాలో రెండు మండలాలు జగ్గయ్యపేట, వత్సవాయి వారికి పది లక్షలు చొప్పున అందించారు. అందుకు సంబంధించిన చెక్ లను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి(జగ్గయ్యపేట), జి. శిరీష(వత్సవాయి ) పంపిణీ అయింది.

## విద్యార్థుల డేటాను యూడైస్ ప్లస్ వెబ్‌సైట్‌లో నమోదు

● స్కూళ్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు

**అమరావతి,మహానాడు:**
విద్యార్థుల డేటాను యూడైస్ ప్లస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని స్కూళ్లకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి విద్యార్థిని ట్రాక్ చేసేలా డేటా నమోదు చేసి ఉండాలని డీఈవోలు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, టీచర్లకు



సూచించింది. వచ్చే నెల 6వ తేదీలోగా విద్యార్థుల డేటాను నమోదు చేయాలని స్పష్టం చేసింది. ఈ డేటా ఆధారంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం, దుస్తులు, పుస్తకాలు, స్కాలర్‌షిప్ వంటి వాటికి కేంద్రం బడ్జెట్ కేటాయించనుంది.

## ఓసి సంఘాలకు తీన్మార్ మల్లన్న క్షమాపణలు చెప్పాలి

● ఓసి సంఘాల జిల్లా అధ్యక్షుడు జనగాం సంతోష్

**హైదరాబాద్,మహానాడు:**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఓసి సంఘాలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఓసి సంఘాల జిల్లా అధ్యక్షుడు జనగాం సంతోష్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ ప్రెస్ క్లబ్ ఆయన మాట్లాడారు. ఓసి సంఘాలకు కల్పించిన రిజర్వేషన్ వల్ల ముదిరాజులు నష్టపోతున్నారని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టడానికి తీన్మార్ మల్లన్న ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు.





## కన్నా యోగక్షేమాలు తెలుసుకున్న స్పీకర్

**గుంటూరు, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణను ఆదివారం గుంటూరు లోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి, శస్త్ర చికిత్స అనంతరం ఎలా ఉన్నారు అంటూ యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని పుష్పగుచ్ఛం, శాలువాతో కన్నా సత్కరించారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న కేంద్ర మంత్రి, ఎంపీ

**రణస్థలం, మహానాడు:**
ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలంలో యువత ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యుడు నడుకుదుటి ఈశ్వరరావు, ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విశ్వక్సేన్, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొ



న్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం రణస్థలం మండల కేంద్రంలో జనసేన యువ నాయకులు గొర్ల సూర్య నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డుకు ఎంపికైన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

● ఈ నెల 26న చెన్నైలో అవార్డు అందుకోనున్న బుద్ధప్రసాద్

**అవనిగడ్డ,మహానాడు:**
అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 26న చెన్నై రొయ్యపేటలోని మ్యూజిక్ అకాడమీలో శ్రీ కళా సుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సిల్వర్ జూబ్లీ వాలిడిక్టరీ సెలెబ్రేషన్స్, అవార్డ్స్ సెరెమనీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో వైద్య, రాజకీయ, నృత్య, సంగీత రంగాల్లో గుర్తింపు పొందిన వారికి అవార్డులు ప్రదానం చేయనున్నారు.



శ్రీ కళా సుధ వ్యవస్థాపక అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ స్వాగత ఉప న్యాసంతో ప్రారంభమయ్యే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వీజీఎన్ హోమ్స్ క్రెడాయ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ – పద్మ దేవదాస్, పద్మభూషణ్ పీ.సుశీల, ఆచార్య సీఎంకే రెడ్డి, ప్రముఖ సినీ నిర్మాత ఏఎం రత్నం, ప్రముఖులు విచ్చేయనున్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024

# సర్పంచ్‌ల డిమాండ్లను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

- పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

**తిరుపతి, మహానాడు:**

రాష్ట్రంలోని సర్పంచ్‌ల డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని

పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ మేరకు తిరుపతి నగరంలోని ప్రెస్ క్లబ్‌లో పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేత హోదాలో 2004 జనవరి మూడోతేదీన మంగళగిరి లోని సికె కన్వెన్షన్ లో సర్పంచ్ల రాష్ట్ర సదస్సుకు హాజరైన 16 డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందులో భాగంగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నందుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. శనివారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పంచాయతీరాజ్ శాఖ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిన ఐదు డిమాండ్ లివి.



- గత ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించి వాడుకున్న 15వ ఆర్థిక సంఘం నిధులు 988 కోట్ల రూపాయలను గ్రామ పంచాయతీలకు మండల పరిషత్లకు జిల్లా పరిషత్లకు విడుదల చేస్తూ నిన్న నిర్ణయం తీసుకొని ఆదివారం ఉదయమే గ్రామపంచాయతీల పి.ఎఫ్.ఎం.ఎస్ అకౌంట్లో జమ చేయించారు.
- స్థానిక సంస్థలలో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అన్న నిబంధనను తొలగించి ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీకి అర్హులు అని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.
- సర్పంచులకు, ఎంపీటీసీలకు, జెడ్‌పిటీలకు, కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు, మండల పరిషత్ అధ్యక్షులకు, జిల్లా పరిషత్ చైర్మన్ లకు, మున్సిపల్ చైర్మన్ లకు, నగర మేయర్లకు గౌరవ వేతనం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులను రాష్ట్రంలోని 13, 336 గ్రామపంచాయతీలలో ఒకే రోజు ఈ నెల 23వ తారీకు గ్రామ సభలు ఏర్పాటు చేసి ఆ గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని తీర్మాణం చేశారు.గ్రామీణ ప్రజలను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు.
- గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి మంచినీరు అందించే జల్జీవన్ మిషన్ పథకానికి 500 కోట్ల రూపాయలు కేటాయించారు.

ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి, నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కిడ్నీబాధిత గ్రామంపై కలెక్టర్ సృజన నజర్

- శరవేగంగా ఎ.కొండూరు సురక్షిత కృష్ణా జలాల ప్రాజెక్టు పనులు
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కిడ్నీ వ్యాధుల ప్రభావిత 38 గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి
- వచ్చే ఏడాది జూన్ 30 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ..
- అంతకుముందే పనుల పూర్తికి చర్యలు
- ప్రస్తుతం తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా,మహానాడు:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎ. కొండూరు మండలము నందు నీటి నాణ్యత పరీక్షలు RWS department నుండి తీసుకున్న తర్వాత ఎ.కొండూరు మండల అన్నీ గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించేందుకు ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం తలపెట్టిన ప్రాజెక్టు పనులు మహాయజ్ఞంల సాగుతున్నాయి. కిడ్నీవ్యాధుల ప్రభావిత గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

38 గ్రామాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణా





సురక్షిత మంచినీటిని అందించేందుకు రూ. 49.94 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు పనులను వచ్చే ఏడాది జూన్ 30 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ.. అంతకుముందే పనుల పూర్తికి అధికార యంత్రాంగం కృషిచేస్తున్నట్లు వెల్లడిం చారు. దీనికోసం గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) పరిధిలో పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అమలుచేస్తున్నట్లు వివరించారు.

కృష్ణా జలాలు ప్రస్తుతం. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం సీపీడబ్ల్యూసీ స్కీమ్ వరకు వస్తున్నాయని.. ఇక్కడి నుంచి కుదపలోని సంప్ దగ్గరకు జలాలను తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాత్కాలికంగా ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యవరకు కృష్ణ నీటిని ఈ సంప్ నుంచి నీటిని ట్యాంకర్ల ద్వారా ఎ. కొండూరు మండలంలోని వివిధ గ్రామాలకు అందిస్తున్నట్లు వివరించారు. శాశ్వత ప్రాజెక్టు పనులు పూర్తయ్యేవరకు ఈ విధంగా తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా కిడ్నీ వ్యాధుల ప్రభావిత గ్రామాలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నామని.. ఇటీవల రూ.1.60 కోట్ల డీఎంఎఫ్ గ్రాంట్ను కూడా ఇందుకోసం అందించినట్లు వివరించారు.

### శాశ్వత ప్రాజెక్టు రూపురేఖలు:

శాశ్వత ప్రాజెక్టు కింద కుదప సంప్ దగ్గరి కొండపై ఓవర్ హెడ్ రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నారు సంప్ నుంచి కృష్ణా జలాలను శుద్ధిచేసి ఈ ఓవర్ హెడ్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తారు. అక్కడినుంచి ఎ.కొండూరు మండలంలోని 38 కిడ్నీ ప్రభావిత గ్రామాలకు పైపులైన్లు, డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ల ద్వారా నీరు సరఫరా జరుగుతుంది. ఓవర్ హెడ్ రిజర్వాయర్ పనులు తుదిదశకు చేరుకోగా.. 200 కి.మీ. మేర చేపట్టిన పైపులైన్ల పనుల్లో ఇప్పటికే 30 కి. మీ. పూర్తికాగా, మరో 70 కి.మీ, పనులు చివరిదశలో ఉన్నాయి.

ఎ.కొండూరులో మండలంలోని 38 గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఓవర్ హెడ్ రిజర్వాయర్లకు అదనంగా మరో 14 ఓవర్హెడ్ రిజర్వాయర్లను ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్నట్లు, ఈ ప్రాజెక్టు పనులను నిరంతరం సమన్వయంతో పర్యవేక్షిస్తున్నామని అతి త్వరలో పూర్తి పనులు పూర్తి

చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో వీలైనంత త్వరగా పనుల పూర్తికి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన వెల్లడించారు

# టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పావెల్ దురోవ్ అరెస్టు

**పారిస్‌ద, మహానాడు:**

టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పావెల్ దురోవ్‌ను(39) పారిస్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అజర్‌బైజాన్ నుంచి లే బోర్గట్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన్ను కస్టడీలోకి తీసుకున్నారు. టెలిగ్రామ్లో మోసం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ నేరాలు, పిల్లలపై నేరాలు, పెడోఫిలిక్ కంటెంట్, వ్యవస్థీకృత నేరాల్ని ప్రోత్సహించడం వంటి ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. దీంతో గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసిన అధికారులు, తాజాగా అదుపులోకి తీసుకున్నారు.

అయితే, తనపై అరెస్ట్ వారెంట్ జారీ అయినప్పటి నుంచి దురోవ ఫ్రాన్స్, యూరప్లోని దేశాల్లో పర్యటించలేదు. తాజాగా లే బోర్గట్ వచ్చిన పావెల్ దురోవ్‌ను అరెస్ట్ చేసినట్లు మాస్కో టైమ్స్ పేర్కొంది. టెలిగ్రామ్ యాప్ వ్యవస్థాపకుడు దురోవ్ రష్యాలో జన్మించారు. ప్రస్తుతం అయన దుబాయ్లో ఉంటున్నారు. VKontakte యాప్నకు సంబంధించి వినియోగదారుల డేటాను రష్యాలో భద్రతా అధికారులతో పంచుకోవడానికి నిరాకరించారు.

దీంతో అక్కడి ప్రభుత్వంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత టెలిగ్రామ్ను అడ్డుకునేందుకు రష్యా




ప్రభుత్వం విఫలయత్నం చేసింది. దీంతో దురోవ్ 2014లో రష్యాను విడిచిపెట్టారు. 2021 ఆగస్టులో ఫ్రెంచ్ పౌరసత్వ తీసుకున్నారు.

ఈ నేపథ్యంలో తనపై అరెస్టు వారెంట్ ఉన్నప్పటికీ, పావెల్ దురోవ్ పారిస్‌కు రావడంపై విచారణ అధికారి ఒకరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పావెల్‌ను ఆదివారం న్యాయస్థానంలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఇక టెలిగ్రామ్ యాప్ను ప్రపంచవ్యాప్తంగా సుమారు 900 మిలియన్ల మంది వినియోగిస్తున్నారు.

# అజ్ఞాన తిమిరాలను తొలగించే వారే గురువు

- ఆర్ఎస్ఎస్ సేవలు అమోఘం
- ఉపాధ్యాయ పరిచయ వర్గ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం,మహానాడు:**

విద్యార్థుల్లోని అజ్ఞాన తిమిరాలను తొలగించేవాడే గురువు అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పిఎన్ కాలనీలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ పరిచయ వర్గ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గురువు అంటే సాక్షాత్తు ఆ భగవంతుడు స్వరూపం అని చెప్పారు. సంస్కృతంలో గు అనే శబ్దానికి చీకటి అనే అర్థం అని రు అంటే నాశనం చేసే తేజస్సు అని పేర్కొన్నారు. అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానం అనే వెలుగుని ప్రసాదించే వాడే గురువు అని పేర్కొన్నారు.

మన గమ్యానికి దారి చూపించేవాడు, మనకు తెలియని విషయాన్ని చెబుతూ జ్ఞాన సంపన్నులను చేసేవాడు గురువు



అని చెప్పారు. కేవలం చదువు చెప్పేవారే గురువులు కాదని జ్ఞానాన్ని ప్రసాదించే వాళ్ళు ఎవరైనా మనకు గురు సమానులేనని వివరించారు.

ఉపాధ్యాయులు సంప్రదాయాలు పట్ల గౌరవము, దైవభక్తి, పాండిత్యం, న్యాయ బుద్ధి, ధర్మాన్ని, జ్ఞానము కలిగి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బుడుమూరు శ్రీరామ్ మూర్తి, కొండపల్లి రామారావు, అందవరపు సంతోష్, అందవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్
- రేవంత్ రెడ్డి నీకు అప్పులు గురించి మాట్లాడే హక్కు ఉందా?
- డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో 65 వేల కోట్ల అప్పు చేసింది.
- ఐదు సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం చేయబోయే అప్పు 4 లక్షల 87 వేల 500 కోట్లు.
- రుణమాఫీ పై మంత్రులు తలా తోక లేని మాటలు మాట్లాడుతున్నారు
- వెంటనే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- జ్వరాలతో రాష్ట్రం అతలాకుతం అవుతోంది
- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించే పరిస్థితి ఏర్పడింది
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మహానాడు:**

విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రతి ఇంటిలో ఇద్దరు జ్వరంతో బాధ పడుతున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రజల్ని పట్టించుకోవటం లేదు. ప్రభుత్వం ప్రత్యర్థులపై విషంచిమ్మే ప్రయత్నం చేస్తోంది. విష జ్వరాలపై పత్రికల్లో పతాకశీర్షికన వార్తలు వస్తున్నాయి.

డెంగ్యూతో మరణించారని రోజు వార్తలు వస్తున్నాయి. పిట్టల్లా గా ప్రజలు రాలిపోతాఉంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో గజగజ లాడుతున్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ధర్నాలు చేస్తున్నారు.

ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు ప్రయత్నం చేస్తోంది. హైడ్రా పేరుతో హైడ్రామా నడుపుతోంది. ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకుని పని చేస్తోంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు. ప్రజల పక్షాన నిబద్ధతగా పని చేసిన వ్యక్తి పల్లా. కాంగ్రెస్ కండువా కప్పుకోండి.. లేకపోతే ఇబ్బంది పెడతాం అన్నట్లు రేవంత్ తీరు. అక్రమ కేసులు పెడతాం.. మీ ఆస్తులు కూల్చేస్తాం అనే ధరణితో రేవంత్ ప్రభుత్వం పని చేస్తోంది.

పటాన్ చెరువు ఎమ్మెల్యేపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టారు. 300 కోట్ల ఫైన్ వేసి నానా ఇబ్బందులు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పారు. కాంగ్రెస్ కండువా కప్పగానే మైనింగ్ కేసు అటకెక్కింది. పల్లా రాజేశ్వరరెడ్డిని ఇబ్బందిపెట్టేలా అక్రమ కేసులు పెడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లాపై 6 కేసులు పెట్టారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి భార్య, పిల్లలపై కూడా కేసులు పెట్టారు. మానసికంగా.. పొలిటికల్ గా.. ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వం కుట్ర.

న్యాయం లేకుండా.. నోటీసులు ఇవ్వకుండా హైడ్రా పేరుతో డ్రామాలు. పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీ లు ఒక్క ఇంచు ప్రభుత్వ భూమి ఉంటే చెప్పండి 24గంటల్లో తొలిగిస్తారు. మెడికల్ కాలేజీలో ఎంతో మంది వైద్యం పొందుతారు అక్కడ. అన్ని పర్మిషన్స్ తో కాలేజీ నిర్మించారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలేజీల మీద దాడి చేస్తున్నారు. ఎఫ్టీఎల్ లోకాని..బఫర్ లో కాని లేదని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ సర్వే రిపోర్ట్ ఇచ్చారు. 813 సర్వేనెంబర్లో ఎలాంటి బఫర్ భూమి లేదని అప్పటి జిల్లా కలెక్టర్ రిపోర్టు ఇచ్చారు.

హెచ్ఎండీఏ పర్మిషన్‌తోనే పర్మిషన్ ఉంది. పల్లాపై కేవలం రాజకీయంగా జరుగుతున్న కుట్ర మాత్రమే. అక్రమాలను మేం ఎప్పటికీ సమర్థించం. రాజకీయ ప్రేరేపితపై చర్యలను అధికారు ప్రేరేపించటం కరెక్ట్ కాదు. అధికారం ఉందని రాత్రికిరాత్రే బుల్డోజింగ్ పద్ధతి చేయటం సరికాదు. అధికారులు అత్యుత్సాహం పోవద్దు.. అన్ని పరిశీలించండి. రాజకీయ కక్షలను విద్యాసంస్థలు, ఆసుపత్రులపై రుద్దొద్దు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి టార్గెట్ చేసి సీట్లు పెంచుకొనే అవకాశం ఇవ్వలేదు. మీడియా సమక్షంలో కొలవండి. ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రులు బెడ్స్ దొరకతలేవు. ప్రైవేట్ ఆసుపత్రులు బెడ్స్ కోసం మాకు ఫోన్ చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే 36శాతం డెంగీ కేసు లు పెరిగాయి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులే లేవు. గాంధీ ఆస్పత్రిలో సింపుల్ మెడిసిన్ కూడా అందుబాటులో లేదు. రివ్యూ చేయాల్సింది ప్రజారోగ్యము పైన. రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసింది. జ్వరాలతో రాష్ట్రం అతలాకుతం అవుతోంది. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పెట్టి, ఒక్క డ్రైవ్ తీసుకోవాల్సింది అవసరం.

మంత్రులు రుణమాఫీ పైన సాకులు చెబుతున్నారు. రుణమాఫీ పైన వైట్ పేపర్ రిలీజ్ చేయండి. ఇప్పుడేం సాంకేతిక కారణాలు చెప్పుతున్నారు. గతంలో ఎందుకో రాలేదు సాంకేతిక కారణాలు. ఆర్మూర్ లో రైతులు భారీ ధర్నా చేపట్టారు,రైతులే రైతు సంఘాలే రోడ్ మీదుకు వచ్చి ఆందోళన చేస్తున్నాయి. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటు అయింది. రుణమాఫీపై పెట్టిన గడువులన్నీ జోక్ అయ్యాయి. ప్లానింగ్ లేక కుంటిసాకులు చెబుతున్నరు.

తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మేము 72వేలు కోట్ల రూపాయలు రైతుబంధు ఇచ్చాము. 30




వేల కోట్లు రుణమాఫీ చేశాం. అప్పులు పేర్లు చెప్పి తప్పించుకొనే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. అలవికాని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాన్ని బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎనిమిది నెలల్లో 65 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అంటే నెలకు 8125 కోట్లు ఈ ప్రభుత్వం అప్పు చేస్తుంది. అంటే ఐదు సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం చేయబోయే అప్పు 4 లక్షల 87 వేల 500 కోట్లు. బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలలో నాలుగు లక్షల 26000 వేల కోట్లు అప్పు మాత్రమే చేసింది.

FRBM కింద 42,118 కోట్లు అప్పు చేసింది. వివిధ కార్పొరేషన్ల నుండి 22, 840 కోట్లు అప్పు చేసింది ప్రభుత్వం. ఈ ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు మొత్తం 65 వేల కోట్లు. రేవంత్ రెడ్డి నీకు అప్పులు గురించి మాట్లాడే హక్కు ఉందా? ఆస్తుల కల్పన చేశాం, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించాం. ఉప ముఖ్యమంత్రి అబద్ధాలు ప్రచారం చేస్తున్నరు. అడ్డగోలు హామీలు ఇచ్చి..నెరవేర్చలేక బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నరు.

పరిపాలనంతా ఆగమాగం చేశారు. పంచాయతీ సెక్రెటరీలు మాస్ లీవ్ పెట్టాలని నిర్ణయం తీసుకుంటున్నరు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు ఇవ్వలేదు.

గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ అటకెక్కింది. సమస్యల వలయంలో రాష్ట్రం ఉంటే..రాజకీయ కుట్రలకే పరిమితమవుతున్నరు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై 53 కేసులు



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అనుచరులపై తాజాగా మరో నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి. 2010లో బంగ్లాదేశ్ రైఫిల్స్ ఉన్నతాధికారి మరణానికి సంబంధించి కేసు నమోదైంది. దీంతో ఇప్పటివరకు హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 53కు చేరింది.

బంగ్లాదేశ్‌లో రైఫిల్స్‌లో 2010లో డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా అబ్దుల్ రహీం ఉన్న సమయంలో అక్కడి ఫీల్‌ఖానాలో మారణహోమం సంభవించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న రహీం.. అదే ఏడాది జులై 29న జైల్లో మరణించాడు. దీనిపై రహీం కుమారుడు అబ్దుల్ అజీజ్ తాజాగా దాఖలు చేసిన పిటిషన్‌పై మాజీ ప్రధాని హసీనాపై అభియోగాలు మోపారు. జులై 18న చెలరేగిన హింసాత్మక ఘటనల్లో మిలటరీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటనలో హసీనాతోపాటు మరో 48 మందిపై హత్యకేసు నమోదైంది. ట్రేడింగ్ కార్పొరేషన్‌కు చెందిన వ్యక్తితోపాటు ఆటోరిక్షా డ్రైవర్ మరణం కేసుల్లో హసీనాతోపాటు పలువురిపై హత్యకేసు నమోదైంది.

మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణ హోమానికి సంబంధించి ఏడు, ఒకటి అపహరణతో పాటు బీఎన్‌పీ పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలో మాజీ ప్రధాని హసీనాపై దాడి కేసు నమోదయ్యింది.



## రాత్రి వేళలో మట్టి తరలింపు!


- కడపలో ట్రాక్టర్ లోడు రూ. 2,000

**కడప, మహానాడు:** సిద్ధవటం మండలం, టక్కోలి ఎర్ర చెరువు నుంచి ప్రతినిత్యం రాత్రి వేళలో జెసిబి యంత్రంతో ట్రాక్టర్ల ద్వారా చెరువు మట్టిని మట్టి మాఫియా విచ్చలవిడిగా జిల్లా కేంద్రం కడపకు తరలిస్తోందని ఆ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ట్రాక్టర్ విలువ 2000 రూపాయలకు విక్రయిస్తూ అక్రమ సంపాదన దందా సాగుతోందని తెలిపారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జోరుగా రవాణా జరుగుతోందని, అధికారులు వెంటనే మట్టి తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. గ్రామ సచివాలయ వీఆర్వో చంద్ర వివరణ కోరగా ఈ విషయం మా దృష్టికి రాలేదని చుట్టుపక్కల రైతులతో గ్రామస్తులతో విచారించి చెరువులో ఉన్న మట్టి తరలిపోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, మహానాడు:** అత్యవసర సమయంలో అప్పులు చేసి వైద్యం చేయించుకున్న వారికి, ఆరోగ్యశ్రీలో వర్తించని వైద్యానికి సీఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నట్టు, అటువంటి సీఎం సహాయ నిధిని గత ప్రభుత్వ జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని శాసనసభ్యుడుగా గద్దె రామమోహన్ అన్నారు. ఆదివారం ఉదయం అశోక్ నగర్ లోని తెదేపా కార్యాలయంలో 2వ డివిజన్ బ్రహ్మానంద రెడ్డి నగర్‌కు చెందిన దుక్క లక్ష్మణరావుకు మోకాలు



ఆపరేషన్ నిమిత్తం రూ.లక్షా పదివేలు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాన్ని గద్దె రామ్మోహన్ అందజేశారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది పేదలకు భరోసా ఇచ్చే మంచి పథకం అన్నారు. మళ్లీ చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

## రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడొచ్చు

- ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మహానాడు:** రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడొచ్చని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఆదివారం లాలాపేట్ లోని గర్ల్స్ హైస్కూల్లో డాక్టర్ బి.రవి కుమార్ స్ఫూర్తితో బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచు



కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే విధంగా ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కుమార్ స్ఫూర్తితో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రవి హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖరే, ప్రభాకర్, మనోజ్, శ్రీనివాస్, నూరుద్దీన్, వార్డు అధ్యక్షుడు సలీం, హఫీజ్, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సముద్రుడు వెనక్కి...

- బయటపడ్డ రాళ్ళు
- పర్యాటకుల సందడి

**విశాఖపట్నం, మహానాడు:** సాగర తీరంలో ఎగిసిపడే అలలను చూస్తే పెద్దవాళ్ళు కూడా పిల్లలైపోతారు. సరదాగా నీళ్లల్లో ఆడుతూ సేదతీరుతారు. అదే అలలు కాస్త వెనక్కి వెళితే.. రోజూ నీళ్ళలో మునిగి ఉండే తీరం ఇంకాస్త బయటపడితే..? అరుదుగా జరిగే ఇలాంటి సంఘటనే వైజాగ్ లోని ఆర్కే బీచ్ లో చోటుచేసుకుంది. సముద్రం దాదాపుగా నాలుగు వందల మీటర్ల వెనక్కి వెళ్లింది. దీంతో తీరంలోని రాళ్ళు బయటపడ్డాయి. బీచ్ లో సేద తీరేందుకు వచ్చిన జనం ఇది చూసి ఆశ్చర్యపోయారు. ఆపై రాళ్ళపైకి చేరి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.

## ఎమ్మెల్సీ పదవి నుంచి అనంతబాబును తొలగించాలి

- మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

**గుంటూరు, మహానాడు:** వైసీపీ కార్యకర్తలకు ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎంపీతో కలిసి దళితులను ఎలా చంపాలి, మహిళలను ఎలా వేధించాలి అని శిక్షణ ఇప్పిస్తారని, ఇప్పటికే అనంత బాబు సమాజంలో అప్రతిష్ఠ పాలయ్యారని తక్షణం ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని మాజీ మంత్రి డొక్కా




మాణిక్యప్రసాద్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలపై అత్యాచారాలు, వేధింపులకు పాల్పడటాన్ని సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాయి. అనంత బాబు వంటి వారిపై చర్యలు తీసుకోవాలని త్వరలోనే గవర్నర్ కలుస్తాం. అనంత్ బాబు, తోట త్రిమూర్తులపై చర్యలు తీసుకోవాలని, అహంకారాన్ని వైసీపీ నేతలు వదులుకోవాలని ఆయన హితవు పలికారు.

## పరిశుభ్రతకు పెద్దపీట వేద్దాం

- ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మహానాడు:** కాలువల్లో మురుగు పేరుకుపోకుండా, చెత్త ఎక్కడికక్కడే ఉండిపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య అధికారులు, సిబ్బంది తమ విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, తద్వారా పట్టణంలో పరిశుభ్రతకు పెద్దపీట వేద్దామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు



ఆయన ఆదివారం నరసరావుపేట పట్టణంలోని 6, 7 వార్డులోని కాలువల్లో పేరుకున్న చెత్తను పరిశీలించారు. అధికారులను వెంట బెట్టుకుని పరిస్థితిని సమీక్షించారు.

పట్టణంలో మొత్తాన్ని ప్రక్షాళన చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని, అధికారులు కూడా అందుకు తగ్గట్టుగా సహకరించాలని కోరారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించం విషయంలో ఎంత వరకైనా పోరాటం చేస్తానన్నారు. నియోజకవర్గం మొత్తాన్ని ప్రక్షాళన చేసి ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తానని, పాలన అంటే ఏంటో ప్రజలకు చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు.



## స్వయం సహాయక సంఘాలు ఆదాయం పెంచుకోవాలి

- డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్

**గుంటూరు, మహానాడు:** జిల్లాలోని 295 స్వయం సహాయక సంఘాలకు లఖ్ పతి దీదీ పథకం కింద బ్యాంకు రుణాలకు సంబంధించి రూ.38,06,00,000 చెక్కును కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ ఆదివారం పంపిణీ చేశారు. చిరువ్యాపారాల ద్వారా జీవనోపాధులు మెరుగుపర్చుకున్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు, అర్హత ఉన్న వారిని గుర్తించి లఖ్ పత్ దీదీ పథకం లబ్ధిని అందించిన సీఆర్పీలకు ప్రసంశ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయం సహాయక సంఘాల సభ్యులు సంవత్సరానికి కనీసం రూ. లక్ష ఆదాయం సంపాదించే లక్ష్యంతో ఈ పథకం ద్వారా వ్యాపారుల ఏర్పాటుకు రుణాలు అందిస్తున్నారన్నారు. జిల్లాలో ఈ పథకానికి దాదాపు 52,442 మంది స్వయం సహాయ సంఘాల సభ్యులను లక్ష్యంగా నిర్దేశించామని, ఇప్పటికే వీరిలో 38,155 మందికి రుణాలు మంజూరుకు గుర్తించామని తెలిపారు. అంతకుముందు మహారాష్ట్ర లోని జలగామ్ లో జరిగిన లఖ్ పతి దీదీ పథకం సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంను కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు మహ్మద్ నసీర్ అహ్మద్ వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శారమ్మ, డీఆర్డీఏ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**పల్నాడు, మహానాడు:** మహారాష్ట్ర లోని జలగాంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించిన పథకం లఖ్ పతి దీదీ కార్యక్రమాన్ని పల్నాడు




కలెక్టరేట్‌లో ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, కలెక్టర్ అరుణ్ బాబు, పథక సంచాలకుడు బాలు నాయక్ తిలకించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు 5184 మందికి ప్రశంసా పత్రాలు, సీఐఎఫ్ రుణాలు రూ. 20 లక్షలు, బ్యాంక్ లింకేజీ రుణాలు రూ. 54 కోట్ల 14 లక్షల చెక్కులను వారు పంపిణీ చేశారు.

## ఆ యువకులు మృతి!

- బాధిత కుటుంబాలను ఓదార్చిన టీడీపీ నేత లక్ష్మి

**దర్శి, మహానాడు:** దర్శి బ్రాంచ్ కెనాల్‌లో ఈతకు వెళ్ళి గల్లంతయిన ముగ్గురు యువకులు మృతి చెందారు. యువకుల గల్లంతు సమాచారం తెలుసుకున్న అధికార యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టడంతో వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసు అధికారుల సహకారంతో ఎన్డీఆర్ బృందాలు శ్రమించాయి. అయినా ఫలితం లేకపోయింది. బ్రాంచ్ కాలవలో కొట్టుకుపోయిన లోకేష్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మణికంఠ రెడ్డి మృతి పట్ల దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి విచారణం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024













# ఎన్టీఆర్ నిజంగా యుగ పురుషుడు

● **శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు**




**గుంటూరు, మహానాడు:** రకరకాల పాత్రల్లో ఒదిగిపోయి కళాకారులకు ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలిచిన నందమూరి తారక రామారావు నిజంగా యుగ పురుషుడని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రైలుపేట పద్మశ్రీ ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ 55 వ వసంతాల వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అయ్యన్నపాత్రుడుతో పాటు ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు, సినీ నిర్మాతలు సి.అశ్వినీదత్, వై.వి.ఎస్ చౌదరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్‌ను అశ్వనీదత్ విభిన్న పాత్రలో చూపించారు.. ఎదురులేని మనిషి సినిమా తీసి మంచి విజయం సొంతం చేసుకున్నారు... యుగపురుషుడు అనే టైటిల్‌తో ఎన్టీఆర్‌తో సినిమా తీశారు.. ఎన్టీఆర్ నిజంగా యుగ పురుషుడు! రాముడు, కృష్ణుడు, రావణసురుడు, దుర్యోధనుడు ఇలా ఎన్నో పాత్రలు వేశారు.. ప్రపంచంలోనే ఇన్ని రకాల పాత్రలు వేసి మెప్పించిన వారు లేరు.. నిర్మాత, దర్శకుడిగా, నటుడిగా తక్కువ రోజుల్లో దాన వీరశూరకర్ణ తీసిన వ్యక్తి ఎన్టీఆర్.. రాజకీయాల్లో వస్తున్నారంటే ఎంతోమంది ఎన్టీఆర్‌ను విమర్శించారు..





రాజకీయాల్లో రాణిస్తారని 25 ఏళ్ళ వయసులోనే నేను ఎన్టీఆర్ ను నమ్మాను.. కుటుంబ విలువలను చాటు చెబుతూ అనేక సినిమాలు తీశారు.. వరకట్నం, ఉమ్మడి కుటుంబం, లవకుశ లాంటి చక్కటి చిత్రాలతో మెప్పించారు.. దివిసీమ తుపాను వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ముందుకు వచ్చారు.. ఈతరం వారికి ఎన్టీఆర్ గొప్పతనం గురించి చెప్పాల్సిన బాధ్యత మనమీద ఉంది... మహిళలంటే ఎన్టీఆర్ కు ఎంతో గౌరవం.. నేను 25 ఏళ్లకే ఎమ్మెల్యే కావడానికి కారణం ఎన్టీఆర్... నాకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి ఎన్టీఆర్... చిన్నవయసులోనే మంత్రి పదవి కూడా ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్... అప్పట్లో దేశంలోనే అతిపిన్న వయసులోనే మంత్రి అయ్యాను.. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్.. పద్మావతి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన మహిళలను ప్రోత్సాహించారు... రాజకీయాల్లోనూ మహిళలను ప్రోత్సహించారు.. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.

గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే జాతీయవాదం, తెలుగు, రసస్ఫూర్తి కలయిక.. ఎన్టీఆర్ కు దైవభక్తి ఎంతో ఉంది. దేశభక్తి అంత కంటే ఎక్కువే ఉంది.. పాలకుడిగా పథకాలకు తెలుగు పేరు పెట్టిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్... ఎన్టీఆర్ లాంటి నటుడిని మనం చూడలేం.. ఎలాంటి పాత్రలోనైనా రసస్ఫూర్తిని ప్రదర్శించిన ఏకైక నటుడు అని తెలిపారు. పద్మశ్రీ ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ 55 వసంతాల వేడుకలు అసోసియేషన్ సభ్యులు జుజ్జూరి మల్లికార్జునరావు, చిర్రావూరి సాంబశివరావు, దారపనేని శివప్రసాద్, కేటీవల్లి సాంబశివరావు. ఎం.సుబ్బారావు నిర్వహించగా... రాయపాటి సత్యనారాయణ అతిథులను ఆహ్వానించి స్వాగతం పలికారు.







11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024





# తెలంగాణ టీడీపీ కమిటీలు రద్దు

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణలో టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా నాయకులు సమిష్టి కృషి చేయాలని టీడీపీ జాతీయ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నేతలతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బాబు వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీ సభ్యత్వాలు, మళ్లీ అధికారంలోకి వచ్చే అంశాలు, పార్టీ నేతల పనితీరుపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ టీడీపీ నాయకులు, తాను ఆశించిన మేరకు పనిచేయడం లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చే సినట్లు సమాచారం. తెలంగాణలో మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితులున్నాయని, దానిని సద్వినియోగం చేసుకుని సమిష్టి నిర్ణయాలతో ప్రజాక్షేత్రంలోకి దూసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. తాను గతంలో కొందరిపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను వారు సక్రమంగా నిర్వర్తించలేకపోయారని, పార్టీ ఆఫీసులో కూర్చుంటే నాయకులు కాలేరని, ప్రజాక్షేత్రంలో పనిచేయాలని స్పష్టం చేశారు. తాను గతంలో కొందరికి సహాయం చేశానని, కానీ దానిని వారు దానిని దుర్వినియోగం చేశారని, ఇకపై అలాంటి పొరపాట్లు చేయనని వ్యాఖ్యానించడంతో అక్కడున్న నేతలు ఖంగుతిన్నారు.

ప్రస్తుతం ఉన్న రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాని స్థానంలో జిల్లాల్లో అడ్‌హక్ కమిటీలు వేసుకోవాలని, రాష్ట్ర



అధ్యక్షుడిని వీలునుబట్టి ప్రకటిస్తానన్నారు. తన అంచనాలకు తగినట్లు రాష్ట్ర నాయకులు పనిచేయనందుకే, సమర్ధులకు రాష్ట్ర పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నట్లు చెప్పకనే చెప్పారు. పార్టీ సభ్యత్వాలు ఆఫ్‌లైన్-ఆన్‌లైన్‌గా వర్గీకరించామని, ఎక్కువ సభ్యత్వాలు చేసిన వారిని ప్రోత్సహిస్తామన్నారు.

'నాకు ఏపీలోనే సమయం సరిపోవడం లేదు. అక్కడ జగన్ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాడు. దాన్ని మళ్లీ గాడిలో పెట్టాల్సిన బాధ్యత ఉంది. కాబట్టి నేను ఇక్కడ ఎక్కువ దృష్టి సారించలేను. కిందిస్థాయి నుంచే నాయకత్వం రావాలి. అలా వచ్చిన సమర్థులకే పగ్గాలిస్తా. ఆలోగా మీరు మిమ్మల్ని సమర్ధులైన నేతలుగా రుజువుచేసుకోండి. జనంలోకి వెళ్లండి. నన్నుఇక్కడకు వచ్చి ప్రచారం చేయమని అడగవద్దు. తెలంగాణలో మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంది. దాన్ని మీరే సద్వినియోగం చేసుకోండి' అని దిశానిర్దేశం చేశారు.

చంద్రబాబునాయుడు ఇంకా ఏమన్నారంటే.. తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కొరకు పెట్టిన పార్టీ. హైదరాబాద్ నడిబొడ్డున ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పటికీ కార్యకర్తలు గ్రామాలలో నిలబడి ఉన్నారు.

ఏపీలో సమస్యల వల్ల ఇక్కడ పార్టీకి ఎక్కువ సమయాన్ని ఇవ్వలేకపోయాను. ఏపీలో గత 5 సంవత్సరాలలో పార్టీ నాయకులపైన ఎన్నో కేసులు పెట్టారు. వాటిని ఎదుర్కొంటూనే ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాల్సి వచ్చింది. ఎదురొడ్డి పోరాడాం. రాజీపడకుండా వీరోచితంగా పోరాడి ప్రజలలో విశ్వాసం కల్పించడం వల్ల తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఎప్పుడూ రాని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. సర్వశక్తులు వడ్డి పని చేసే నాయకులను క్షేత్రస్థాయిలో పెట్టాం. గత ఎన్నికలలో 80 మంది కొత్త అభ్యర్థులను నిలబెట్టడం జరిగింది. గెలుపే ధ్యేయంగా పని చేశాం. ఇవ్వన్నీ చేయడం వల్ల పార్టీపై ప్రజలలో నమ్మకం వచ్చింది.

ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓటు బ్యాంక్ వచ్చింది. ఇండియాలోనే హిస్టారికల్ విక్టరీని ప్రజలు కూటమికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 4వసారి ముఖ్యమంత్రి అయ్యాక మన ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఇండియా టుడే సర్వేలో మూడ్ ఆఫ్‌ది నేషన్‌లో మనకు హైయెస్ట్ ర్యాంక్ వచ్చే పరిస్థితి ఉంది.

మొదటిసారి నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజులలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. కఠిన నిర్ణయాలు తీసుకుని ప్రజలను కన్విన్స్ చేసి సంస్కరణలను తీసుకొచ్చాం.

ఆ రోజు విజన్-2020 తీసుకొచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం వల్ల హైదరాబాద్ సిటీ ఇప్పుడు ఈ స్థాయికి చేరుకుంది. ఆరోజు మన ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీల వల్ల తెలుగు కమ్యూనిటీని ప్రపంచంలో నిలబెట్టే పరిస్థితి వచ్చింది. శంషాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ దేశంలోనే మొట్టమొదటిది. పవర్ సెక్టార్‌లో సంస్కరణలను తీసుకొచ్చాం.

ఇటువంటి సంస్కరణల వల్ల సంపద సృష్టించబడిరది. ఇప్పుడు 2047-విజన్‌ను తీసుకుని ముందుకెళ్తున్నాం. అక్రమ అరెస్టు చేసినప్పుడు పేరు తెలియని దేశాలలో కూడా ఉద్యమాలు చేశారు. మనం చేసిన పనులను ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకుంటారనడానికి ఇదొక నిదర్శనం. మబ్బులు వస్తూ ఉంటాయి... కానీ వాటిని ఛేదించుకుని ముందుకు వెళ్లే నాయకత్వం ఉండాలి.

తెలంగాణ రాష్ట్రంలో పార్టీ నాయకత్వం ఇక్కడ ప్రజలలో నమ్మకం కలిగించాలి. ప్రజలలో విశ్వాసాన్ని పెంచుకోవాలి. 2014లో తెలుగుదేశం పార్టీ, బీజేపీ కలిసి పోటీ చేయడం జరిగింది. అప్పుడు తెలుగుదేశంపార్టీకి 22 శాతం ఓట్లు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ, బీజేపీ కలిసి 20 అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్నాం. తెలుగుదేశం పార్టీ 15 అసెంబ్లీ స్థానాలను ఆ ఎన్నికలలో గెలిచింది.

అందరూ కలిసి పార్టీని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలో ఆలోచించాలి. రాబోయే రోజులలో పార్టీకి డ్యామేజి జరగకుండా, పార్టీకి గుర్తింపు తీసుకొచ్చే నాయకత్వం ఉండాలి. స్టెప్ బై స్టెప్ పార్టీని బిల్డప్ చేసుకోవాల్సిన అవసరముంది.

జిల్లా స్థాయిలో, పార్లమెంట్ స్థాయిలో ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు స్పందించాల్సిన అవసరముంది. త్వరలో రెండు రాష్ట్రాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తాం.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలోనూ రెండు విధానాలలోనూ మెంబర్ షిప్‌ను చేసుకుందాం. ప్రజలు ఆమోదించిన నాయకత్వాన్ని తయారు చేసుకోవాలి.

గ్రామ కమిటీలను, మండల కమిటీలను, నియోజకవర్గ కమిటీలను, పార్లమెంట్ పార్టీ కమిటీలను, అనుబంధ సంఘాల కమిటీలను, రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నాం. త్వరలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ స్థాయిలలో అడ్‌హాక్ కమిటీలను నియమిస్తాం.

పని చేసే వ్యక్తులను గుర్తించి పదవులు ఇద్దాం. పార్టీ విధానాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలి. మంచి నాయకత్వాన్ని అభివృద్ధి చేద్దాం. ప్రజలలో ఉండేవాళ్లని ప్రోత్సహించి పదవులను ఇద్దాం. అందరి అభిప్రాయాలను తీసుకుని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం. ప్రజా సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి.

ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్‌గౌడ్, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామమోహన్‌రావు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ నాయకులు కాట్రగడ్డ ప్రసూన, బండి పుల్లయ్య, మండూరి సాంబశివరావు, పొగాకు జయారామ్, కె. గోపి, తెలుగుదేశం ప్రకాష్ రెడ్డి, పోలంపల్లి అశోక్, సామ భూపాల్ రెడ్డి, అజ్మీరా రాజునాయక్, గడ్డి పద్మావతి, కూరపాటి వెంకటేశ్వర్లు, జివిజి నాయుడు, షేక్ ఆరిఫ్, నెల్లూరి దుర్గాప్రసాద్, శ్రీనివాసా నాయుడు, బుగిడి అనూప్ కుమార్, డా? ఎ.ఎస్. రావు, పర్లపల్లి రవీందర్, గజేంద్రగౌడ్, ముంజా వెంకట్రాజం గౌడ్, వెలివెల దుర్గారావు, కుందారపు కృష్ణాచారి, కందికంటి అశోక్ కుమార్‌గౌడ్, ఇల్లెందుల రమేష్, గుళ్లపల్లి ఆనంద్, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, యాదా గౌడ్, విద్యాసాగర్ రావు, సూర్యదేవర లత తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు

- 65 సంఘాలతో ఏర్పాటు
- వి.లచ్చిరెడ్డి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక
- ఉద్యోగుల ఆరోగ్యం, పదోన్నతుల క్యాలెండర్, హౌసింగ్ పాలసీకి కృషి చేస్తా
- వ్యవస్థల రద్దు, సీపీఎస్, జీవో నం.317 రద్దుకై పట్టించుకోని జేఏసీ నాయకులపై మండిపాటు

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణలో ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆవిర్భావించింది. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చిరెడ్డి ఛైర్మన్‌గా ఉద్యోగుల జేఏసీ పురుడు పోసుకుంది. వారసత్వ నాయకత్వంలో నడుస్తున్న టీజీవో, టీఎన్జీవో ఉద్యోగుల జేఏసీకి చెక్ పెడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు కావడం విశేషం.

హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, సి.పి.ఎస్., పెన్షన్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్‌గా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డిని 65 సంఘాల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు ఆవశ్యకత

గత ప్రభుత్వంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, కార్మికుల హక్కులు హరించినా నాడు ఉన్న ఉద్యోగుల జేఏసీ నాయకులు నోరు మెదపలేదు.గత ప్రభుత్వ పెద్దలు ఉద్యోగ సంఘాలను, సంఘాల నేతలను ఉక్కుపాదంతో అణిచివేసినప్పుడు మాట్లాడలేదు.

మొదటి తేదీన ఇవ్వాల్సిన జీతాలను నెల పొడవునా పదేళ్ల పాటు ఇచ్చినప్పుడు, వెంటనే ఇవ్వాల్సిన 3 డీఏలను ఏళ్ల తరబడి పెండింగ్ లోనే ఉంచినప్పుడు ఉలుకు, పలుకు లేకుండా జేఏసీ నాయకులు వ్యవహరించారు.

గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసి, వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసినప్పుడు, ఇతర డిపార్ట్మెంట్లను సైతం ఉనికి లేకుండా చేసినప్పుడు, ఉద్యోగులను రకరకాల ఇబ్బందులు పెట్టినప్పుడు జేఏసీ నాయకులు పట్టించుకోలేదు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీనే జీతాలు పడుతున్నాయి. ఉద్యోగుల కష్టనష్టాల గురించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంపూర్ణ అవగాహన ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఏకతాటిపైకి తెచ్చి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం, సంక్షేమం, ఆరోగ్యం, హౌసింగ్, ఇతర సమస్యలు పరిష్కరించుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు అయింది.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమమే మా ఎజెండా వి.లచ్చిరెడ్డి

గత ప్రభుత్వ పదేళ్ల పాలనాకాలంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పొరపాట్లు, ఉద్యోగులకు జరిగిన అన్యాయాలు మళ్లీ పునరావృతం కావొద్దనే ఆలోచనతోనే మేమంతా ఏకతాటిపైకి వచ్చాం.

వారసత్వంగా వస్తున్న ఉద్యోగ సంఘాలు గతంలో చేసిన ఘనకార్యాలను చూసి ఆవేదనతో మేము ఏకమయ్యాం. భవిష్యత్తులో ఆ సంఘాలు మళ్లీ ఉద్యోగులను మోసం చేయొద్దని, వాటి గుత్తాధిపత్యం ఉండొద్దనేది మా అందరి ఆలోచన.

గత ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ నుంచి 25 వేల మంది ఉద్యోగులను ఇతర శాఖల్లోకి పంపించారు. ఉద్యోగాల కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటే ఉద్యోగాలు పోయినా ఆ సంఘాలు పట్టించుకోలేదు. 610 జీవో అన్యాయంపై పోరాడి తెలంగాణ తెచ్చుకుంటే, వచ్చిన తెలంగాణలో 317 జీవో కింద 50 వేల ఉద్యోగాలు పోతున్నా ఆ సంఘాలు మాట్లాడలేదు.

ఉద్యోగులకు హెల్త్ పాలసీ తెస్తామని ఆ సంఘాలు 2014లో హడావుడి చేసినా పాలసీ తేలేదు. పదోన్నతుల క్యాలెండర్ తెస్తామని చెప్పినా తేలేదు. ఉద్యోగుల హౌజింగ్‌కు సంబంధించి అసలు వారికి ఏ అవగాహన, విధానం లేదు.

ఇలా గత పదేళ్లలో ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ అన్యాయం జరుగుతున్నా మాట్లాడని సంఘాలు ఇప్పుడు మళ్లీ ఉద్యోగులను ఉద్ధరిస్తామని ముందుకొచ్చాయి. పదేళ్లలో ఉద్యోగ, ఆర్టీసీ కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసినా, ఆర్టీసీ, ఉద్యోగ నాయకులను ఇబ్బందిపెట్టినా ఆ సంఘాలు ఏనాడూ మాట్లాడలేదు. ఆర్టీసీ కార్మికులు మరణిస్తున్నా పట్టించుకోని సంఘాలు ఇప్పుడు ఉద్యోగులకు న్యాయం చేస్తామని అంటున్నాయి.

గత పదేళ్లలో ఉద్యోగులకు ఇంత అన్యాయం జరుగుతున్నా, స్వేచ్ఛ లేకపోయినా నోరెత్తని సంఘాలు, ఇప్పుడు కొత్త ప్రభుత్వంలో స్వేచ్ఛ దొరికిందని బయటకువస్తున్నాయి. ఈ సంఘాల నాయకులు ఉద్యోగుల నమ్మకాన్ని కోల్పోయారు. ఇప్పుడు ఉద్యోగులు ఒకవైపు, ఉద్యోగ సంఘాల నేతలు మరో వైపు ఉన్నారు. కేవలం ఉనికిని చాటుకునేందుకే ఆ సంఘాలు ప్రయత్నిస్తున్నాయి.

మేము ఆ సంఘాలకు పోటీగా ముందుకు రావడం లేదు. ఆ సంఘాల గుత్తాధిపత్యం రాచరికంలా ఉండొద్దని, ఉద్యోగులను పట్టించుకోకుంటే ఇక కుదరదని చెప్పేందుకే ఏకమయ్యాం.

### సమస్యలు తెలుసుకుంటాం.. పరిష్కారాన్ని సాధిస్తాం

ఇప్పటివరకు వారసత్వం సంఘాలుగా చెప్పుకుంటున్నవి మూస పద్ధతిలో వెళ్తున్నాయి. ఈ పరిస్థితి మారాలి. ఈ మార్పు తీసుకురావడమే మా లక్ష్యం. ఇందుకు గానూ ఉద్యోగుల వైద్యం, హౌజింగ్, వెల్ఫేర్ వంటి అంశాలపై ప్రత్యేక కమిటీలు వేసి, అందరి అభిప్రాయాలు తీసుకొని విధానాలకు రూపకల్పన చేస్తాం.వీటిని ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి సానుకూల నిర్ణయాలు జరిగేలా చూస్తాం.

డిపార్ట్‌మెంట్‌లవారీగా ఉద్యోగుల సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ సరికొత్త పంథాలో ముందుకెళ్తాం.

కార్యక్రమంలో ఆర్టీసీ, విద్య, న్యాయ, విద్యుత్, మెడికల్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ, జలమండలి, మున్సిపల్, వ్యవసాయ, సీపీఎస్ ,ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, పిసిబి, తదితర ప్రభుత్వ శాఖల, సంస్థల నుంచి ఉద్యోగ సంఘాల నాయకులు అశ్వత్థామ రెడ్డి, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు నిర్మల, లక్ష్మారెడ్డి, సంపత్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, కుమారస్వామి, మైపాల్ రెడ్డి, షౌకత్ అలీ, శ్రీకాంత్ ,గరిక ఉపేందర్ రావు , గోపాల్ రెడ్డి, కే రామకృష్ణ, ఎస్ రాములు, రమేష్ పాక, ఫుల్ సింగ్ చౌహాన్, హరికిషన్, తిరుపతి నాయక్, డాక్టర్ కత్తి జనార్దన్, మేడి రమేష్ దేవికా రొక్కం, మమత, వాణి సక్కుబాయి, కమలాకర్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# గుంటూరు జిల్లాకు జరమొచ్చింది!

గుంటూరు, మహానాడు:

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైరల్ జ్వరాలతో ప్రజలు వణుకుతున్నారు. టైఫాయిడ్, డెంగీ, చికెన్ గునియా జ్వరాలతో కనీసం ఇంటికి ఒకరు చొప్పున జ్వరంతో ఉన్నారు. కుటుంబంలో ఒకరికి వస్తే మిగిలిన వారికీ వ్యాప్తి చెందుతోందని ప్రజలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే నిర్వహించి తగిన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.




# గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి

- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు
- జ్వరపీడితుల వివరాలు సేకరించి వైద్యశిబిరాలు పెట్టాలని ఆదేశం

గన్నవరం,మహానాడు:

నియోజకవర్గంలోని గ్రామాల్లో జ్వరపీడితుల సంఖ్య అధికంగా ఉందని, తక్షణమే గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎక్కువ. మంది జ్వరంతో బాధపడుతున్నారని ఆదివారం సాయంత్రం జర్నలిస్టులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన అయన జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి, నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యులతోనూ, డీపీవో నాగేశ్వరావు నాయక్, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరపీడితుల వివరాలు నమోదు చేసి ఆ వివరాలు తనకి తెలియజేయాలని ఆదేశించారు. జ్వరాలు ఎక్కువగా ఉంటే నివారణ చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని సున్నితంగా మందలించారు. జ్వర



పీడితులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు నిర్వహించి రోగులకు మందులు అందించడంతోపాటు, వైద్య సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

తీవ్ర జ్వరంతో బాధపడుతున్నవారిని ప్రభుత్వ వైద్యశాలలకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మంగళవారం ఉదయం పూర్తి వివరాలు, తీసుకున్న చర్యలతో తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశానికి రావాలని కోరారు. అవసరం అయితే ప్రయివేట్ వైద్యుల సహకారంతో వైద్య శిబిరలు నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024

## కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌పై వేటు

- వివేకా హత్యకేసు నిందితుడికి సకల వసతులు
- జైళ్లశాఖ అదనపు డీఐజీ వర్ర పసాద్‌ను గుంటూరు డీఐజీగా బదిలీ

**కడప జిల్లా,మహానాడు:**

వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీ నాయకులతో అంటకాగిన కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్పై బదిలీ వేటు పడింది. మాజీ మంత్రి వివేకా హత్యకేసు నిందితుడు శివశంకర్‌రెడ్డికి జైలులో అన్ని సౌకర్యాలు సమకూర్చారనే ఆరోపణలు ఉన్నాయి. వీటితో పాటు పలు ఫిర్యాదులు రావడంతో సూపరింటెండెంట్ ప్రకాష్‌ను బదిలీ చేశారు.

కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ప్రకాష్పై బదిలీ వేటు పడింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులతో అంటకాగారనే ఆరోపణలు ఎదుర్కొన్న ప్రకాష్ను నెల్లూరు జైలుకు బదిలీ చేశారు. నెల్లూరు జైలు సూపరింటెండెంట్ రాజేశ్వరరావును కడపకు బదిలీ చేశారు.

రెండేళ్ల కిందట కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వివేకా హత్య కేసు నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి జైల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. శివశంకర్ రెడ్డి బ్యారెక్ సమీపంలోనే గ్యాంగ్‌స్టర్ సునీల్ అనుచరులు హర్ష తేజ్, కేశవ్, వాహిద్లను అందుబాటులో ఉంచడంతో, వారంతా శివశంకర్ రెడ్డికి సహాయకులుగా పనిచేశారనే తెలిసింది.

శివశంకర్ రెడ్డి సిఫారసు మేరకు ఆ ముగ్గురు ఖైదీలను నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌వోపీకి పంపినట్లు తెలిసింది. ప్రస్తుతం హర్ష తేజ బనగానపల్లె జైల్లో, కేశవ్ జమ్మలమడుగు జైల్లో ఉండగా, వాహిద్ కడప జైలు ఆవరణలోని పెట్రోలు బంకులో పనిచేస్తున్నాడు.

దీంతోపాటు 10 నెలల కిందట కడప జైల్లో వివేకా కేసులో అప్రూవర్గా ఉన్న దస్తగిరి ఓ కేసులో నాలుగు నెలలపాటు రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఆ సమయంలో శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి జైల్లోకి వచ్చి దస్తగిరిని కలిసి ప్రలోభ పెట్టారని దస్తగిరి గతంలో ఆరోపణలు చేశాడు.

రాష్ట్ర స్థాయి జైలు ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే డాక్టర్ చైతన్యరెడ్డితో జైల్లో వైద్యశిబిరం ఏర్పాటు చేయించారని



జైలు సూపరింటెండెంట్పై అభియోగాలు వచ్చాయి. జైల్లో పనిచేస్తున్న ఓ మహిళా వైద్యురాలు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి సహకారం అందించే విధంగా చేయడంలో సూపరింటెండెంట్ పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది.

ఇవన్నీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో ప్రకాష్పై బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. వివేకా హత్య కేసులో నిందితులు జైల్లో ఉన్న సమయంలో వారికి నచ్చిన ఆహారం సమకూర్చేందుకు ప్రకాష్ సహకరించినట్లు సమాచారం. ఆయన రెండున్నరేళ్లపాటు సూపరింటెండెంట్గా పని చేసిన సమయంలో కారాగారంలో ఫోన్లు, ఇతరత్రా సామాగ్రి దొరికినట్లు తెలిసింది. జైల్లో జరిగిన వ్యవహారంపై ప్రభుత్వం విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే వీలుందని సమాచారం.

### బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరరావు

కేంద్ర కారాగారం సూపరింటెండెంట్గా కె.రాజేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రకాష్ నెల్లూరు కేంద్ర కారాగారానికి బదిలీ అవ్వడంతో, అక్కడ విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు కడపకు వచ్చారు. దీంతో పాటు ఈయనకు జైళ్లశాఖ రాయలసీమ డీఐజీగా అదనపు బాధ్యతలను సైతం అప్పగించారు. ఇక్కడ పనిచేస్తున్న జైళ్లశాఖ అదనపు డీఐజీ వర్ర పసాద్‌ను గుంటూరు డీఐజీగా బదిలీ చేశారు.

## పెద్దారెడ్డిపై నియోజకవర్గ బహిష్కరణ వేటు

- ఎస్పీ సంచలన నిర్ణయం

**తాడిపత్రి,మహానాడు:**

వైసీపీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి భారీ షాక్ తగిలింది. ఆయనపై జిల్లా ఎస్పీ.. నియోజకవర్గ బహిష్కరణ వేటు వేశారు.

తాము అనుమతి ఇచ్చే వరకు నియోజకవర్గంలోకి అడుగు పెట్టడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు పెద్దారెడ్డి ఇంటి కి నోటీసులు పంపించారు. నిజానికి ఎన్నికల ఫలితాల తర్వాత జరిగిన ఘర్షణల నేపథ్యంలో పెద్దారెడ్డిపై అనధికార వేటు కొనసాగుతోంది.

ఆయనను నగరంలోకి ఒకరకంగా చెప్పాలంటే జిల్లాలోకి కూడా పోలీసులు అనుమతించడం లేదు. అయితే.. ఏదో ఒక కారణంగా పెద్దారెడ్డి మాత్రం నియోజకవర్గంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, పెద్దారెడ్డి వచ్చినప్పుడల్లా ఘర్షణలు జరుగుతున్నాయి.

ఇటీవల నాలుగు రోజుల కిందట కూడా పెద్దారెడ్డి నియోజకవర్గంలోకి ఎంట్రీతో తీవ్ర దుమారం రేగింది. ఆయన నియోజకవర్గంలోకి వచ్చాడని తెలుసుకున్న టీడీపీ నాయ కులు.. ఆయనను ప్రశ్నించేందుకు ఇంటికి చేరుకున్నారు.

దీంతో వైసీపీ నేతలు, కార్యకర్తలు పోగై.. ఇరు పక్షాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. వ్యక్తులకు పెద్దగా గాయాలు కాలేదు.కానీ ఇరు పక్షాలకు చెందిన వాహనాలు తగులబెట్టుకున్నారు. పెద్దారెడ్డి ఇంటి అద్దాలు ధ్వంస మయ్యాయి.

ఈ క్రమంలోనే పోలీసులు పెద్దారెడ్డిని అక్కడి నుంచి అనంతపురం పట్టణానికి పంపించేశారు. కాగా ఎన్నికల



తర్వాత చెలరేగిన హింస.. అనంతర పరిణామాలపై ఇప్పటికే కేసులు నమోదై.. విచారణ పరిధిలో ఉన్నాయి.

ఇటీవల చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో ప్రభుత్వానికి డీజీపీ నివేదిక సమర్పించారు. తాడిపత్రిలో ఇరు పక్షాలు.. అంటే.. టీడీపీ, వైసీపీ కీలక నాయకులు ఉంటే ఇలాంటి ఘర్షణలే ఉంటాయని తేల్చి చెప్పారు. దీంతో గెలిచిన జేసీ అస్మిత్ రెడ్డి కుటుంబాన్ని అలానే ఉంచి, వివాదాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకుడు, పెద్దారెడ్డిని నియోజకవర్గం నుంచి బహిష్కరిస్తూ.. ఎస్పీ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

## పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులకు బదిలీలు లేవు

**అమరావతి,**

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా 2025 మార్చి 31 లోపు పదవీ విరమణ చేస్తుంటే వారికి సాధారణ బదిలీ చేయబోమని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రజా ప్రయోజనం కోసం తప్ప ఇతర పరిస్థితిలో అలాంటి ఉద్యోగాలు ఎవరికి బదిలీలు ఉండవని తెలిపింది.



హైదరాబాదు టిడిపి కార్యాలయంలో ఏపీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును కలిసిన మాజీ మంత్రి బాబు మోహన్

## వందే భారత్ రైల్ ఏలూరులో హాల్ట్

- రైలుకు జెండా ఊపిన మంత్రి కొలుసు పార్థసారధి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు,మహానాడు:**

'వందే భారత్' రైలు ఏలూరు జిల్లా ప్రజలకు అందుబాటులో రావడంలో జిల్లా సామజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడు తుందని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ప్రతిష్టాత్మక 'వందే భారత్' రైల్ కు ఏలూరు లో హాల్టిచ్చిన సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, జనసేన, బిజెపి నాయకులు.లు ఆదివారం సాయంత్రం ఏలూరు రైల్వే స్టేషన్‌లో 'వందే భారత్'కు ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వందే భారత్ రైలుకు ప్రజల నుండి ఆదరణ ఉందన్నారు. ఏలూరు జిల్లా వ్యవసాయ, పారిశ్రామికంగా,ఆక్వా పరంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని, వ్యాపారులు, ప్రజలు వైజాగ్, హైదరాబాద్ ప్రాంతాలకు తక్కువ సమయంలో వెళ్లేందుకు వందే భారత్ రైలు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. వందే భారత్ రైలు కు ఏలూరు లో హాల్ట్ కు కృషిచేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను మంత్రి అభినందించారు.

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ వందే భారత్ రైలు హైదరాబాద్, వైజాగ్ ప్రాంతాలకు వెళ్లే వ్యాపారులు, ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎన్నికల సమయంలో ఏలూరు జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలు వందే భారత్ రైలుకు ఏలూరు స్టేషన్ లో హాల్ట్ గురించి కోరారని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరానన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా




లోకేష్, పవన్ కళ్యాణ్ లకు ఎంపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ పి .ఈ. ఎడ్విన్, సీనియర్ డీఈఈ టి. సురేష్, సీనియర్ డిఓఎం సత్య స్వరూప్, సీనియర్ డిఎస్టిఈ ఎండి. ఆలీఖాన్, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ప్రముఖులు ఎంఆర్ డి బలరాం, ప్రభృతులు పాల్గొన్నారు.

## తెరమీద హీరో.. మరి నిజ జీవితంలో...?


- పాపం, కర్మ వదలదు

**(రమాదేవి)**



మూగ జీవాల మీద ప్రేమ చూపిస్తూ సేవ చేసే బ్లూ క్రాస్ అమలగా మీడియాలలో పేరు, తెరమీద హీరోయిన్. నిజ జీవితంలో హీరో నాగార్జునకు భార్య. అమల కూడా నాగార్జునతో పాటుగా ఎన్ కన్వెన్షన్ భాగస్వామి.

అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా. ఎన్ కన్వెన్షన్ ను కూల్చివేస్తున్న హైడ్రా. సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్. ఎన్ కన్వెన్షన్ దగ్గర భారీగా పోలీసుల మోహరింపు. ఎన్ కన్వెన్షన్ కు వెళ్లే రహదారి మూసివేత. ఎన్ కన్వెన్షన్



నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు. తుమ్మిడి చెరువులో మూడు ఎకరాలకు పైగా ఆక్రమించారని ఫిర్యాదు. తుమ్మిడి చెరువు పరిశీలించి హైడ్రా కూల్చివేతలు.


అక్కినేని నాగేశ్వర రావు హీరో, తరువాత రెండో తరంలో నాగార్జున హీరో. ఎన్నో సినిమాలు చేశారు. నాన్న హయాంలో అన్నపూర్ణ స్టూడియో పెట్టారు. ఎన్నో ఆస్తులు సంపాదించారు. ఇంతవరకు బావుంది.

నాగార్జున వైఎస్ రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా మాట్లాడేవారు. తరువాత వైఎస్ జగన్ రెడ్డికి మద్దతుగా మాట్లాడేవారు.గత జగన్ హయాంలో స్వయంగా సినీపరిశ్రమ నుండి కూడా వచ్చి కలిసివెళ్లారు. వాన్‌పిక్ కేసులో నిమ్మగడ్డతో వ్యాపార భాగస్వామ్యం. ఆయన జైల్లో వుంటే అక్కడ కూడా కలిసి వచ్చేవారు నాగార్జున.

వ్యాపారంలో కొన్ని ఉల్లంఘనలు సహజం. మరీ వైఎస్



రాజశేఖర్ రెడ్డి భయపెడితే భయపడేంత ఆక్రమణలు అనేది నిజం. వారితో అంటకాగి చేసిన వ్యాపారాలు మద్దతు తరువాత జరిగిన పరిణామాలు. తప్పు ఎప్పటికైనా తప్పే. అన్ని సార్లూ మనలను చూసే చూడనట్లు వెళ్లే రాజకీయ



నాయకులు వుండరు. ఒక్కోసారి న్యాయస్థానాలు జోక్యం చేసుకొని ఝాడిస్తాయి అక్ర మార్కులపై.

వెరసి కొన్ని దశాబ్దాల పేరు ప్రఖ్యాతులు నేలపాలు. నిజ జీవితంలో ఆక్రమణదారులు అనే పేరు. ఎంత సంపద వుండి ఏమి ప్రయోజనం? ఏమి చేసుకొంటారు అదంతా! విడాకులు, మళ్లీ కోడలు. గాడిన పడని మూడో తరం నటన. ప్రేక్షకాదరణ లేని పేలవ నటన ఈ తరంలో.

జ్యోతిష్కుడి ముసుగులో ఆఫ్ట్రాల్ వేణుస్వామి లాంటి వారు కూడా కొడుకు పెళ్లప్పుడే మళ్లీ విడిపోతాడు అనే కారు కూతలు. నో వన్ కేర్స్. పాపం వెంటాడుతోందా అంటే కర్మ ఎవరినీ వదలదు.

రాజదాసులా అప్పటి కాంగ్రెస్‌లో రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసినా.. నేటి అదే కాంగ్రెస్ పాలనలో నేలమట్టం అవుతోంది చేసిన పాపం. ఇది దేవుడి స్క్రిప్ట్ కాదు. దిగజారినా.. పాపం, కర్మ వదలదు అనేదానికి ఒక ఉదాహరణ.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 26, ఆగస్టు 2024

## అందరూ థియేటర్‌కు పోతారు 29న
# సరిపోదా శనివారం చూస్తారు : నాని

నేచరల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29, 2024న



తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. తాజాగా పలు ప్రాంతాల్లో చిత్ర యూనిట్ చేసిన ప్రమోషన్ కు అనూహ్య స్పందన వచ్చింది. ఈనెల 29న సినిమా విడుదలకాబోతుంది. అందులో భాగంగా శనివారంనాడు రాత్రి 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని నోవాటెల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సరిమప.. ప్రమోషనల్ సాంగ్ కూడా విడుదలైంది. ఈ సందర్భంగా నేచరల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ థ్యాంక్స్. వచ్చిన దర్శకులకు నాతో కనెక్షన్ వుంది. త్వరలో తెలుస్తుంది మీకు. సినిమా గురించి చాలా చెప్పేశాను. టీజర్, ట్రైలర్ ఏది రిలీజ్ చేసినా అందరూ ఓన్ చేసుకుని ఆదరించారు. ట్రైలర్ లో చిన్నగా అరిశాను. ఈనెల 29న అందరూ అంతరేంజ్ లో సక్సెస్ ఇవ్వాలి. వివేక్ ఏమి తీశాడో 29న మీకే తెలుస్తుంది. వివేక్ శివతాండవం ఈ సినిమాలో చూపించాడు. ఇది వివేక్ కు మైల్ స్టోన్ లా వుంటుంది. మా కష్టాన్ని చూసి మీరు ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నా. జేక్స్ నా ఫ్యాన్. టెన్షన్ వున్నప్పుడు జేక్స్ ఆర్.ఆర్. ఇంటే రిలీఫ్ గా వుంది. సినిమాటో గ్రాఫర్ మురళీ గారు చాలా కేర్ తీసుకుని టేక్ ఎన్ని అయినా కాంప్రమైజ్ కాలేదు. ఇక ఎడిటింగ్ చాలా అద్భుతంగా చేశాడు.

# సెప్టెంబర్ 8న తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఎలక్షన్స్ జరిగి రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి. రెండేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా



సెప్టెంబర్ 8వ తేదీన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించాలని ఛాంబర్ సభ్యులు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఛాంబట్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఫిలింఛాంబర్ స్థాపించి 14 సంవత్స రాలు అయ్యింది. ఎలక్షన్స్ కోసం అడ్వైజర్లుగా సుదర్శన్ థియేటర్ అధినేత భాస్కరరావు, నిర్మాత గురురాజ్, జె వి ఆర్ గార్లు వ్యవరిస్తున్నారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా అడ్వకేట్ కె వి ఎల్ నరసింహారావు గారు వ్యవహరిస్తారు. సెప్టెంబర్ 1వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమౌతుంది. 8వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తారు. ఛాంబర్ లో 1000 మంది ప్రొడ్యూసర్స్, 16000 మంది 24 క్రాఫ్ట్స్ మెంబెర్స్ వున్నారు. సభ్యులకు ఇన్సూరెన్స్, సభ్యుల పిల్లలకు స్కాలర్షిప్ అందిస్తున్నాము. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ఛాంబర్ పనిచేస్తుంది. సభ్యులందరు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నాను. అలాగే తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డ్స్ నిర్వహిస్తోంది. అవార్డ్ కమిటీని ఎఫ్ డి సి వారు ప్రకటించారు. తెలంగాణకు సంబంధం లేనివ్యక్తులు ఎఫ్‌డిసిలో పనిచేస్తున్నారు. మా ఛాంబరుకు ప్రాధాన్యం లేకుండా చేశారు. దీన్ని నేను ఖండిస్తున్నాను. కమిటీని రివైజ్ చెయ్యాలని కోరుతున్నాను అన్నారు.


## తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శిగా
# అమ్మిరాజు కానుమల్లి విజయం

తెలుగు ఫిలిమ్ లోని 24 క్రాఫ్టుకు చెందిన ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి గా అమ్మిరాజు కానుమల్లి విజయం సాధించారు. నేడు, ఆదివారంనాడు జరిగిన కార్యదర్శి ఎన్నికల్లో అమ్మిరాజు 35 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.



ఇంతకుముందు ఈ పోస్ట్ లో దొరై ఉండేవారు. ఇటీవలే జరిగిన మేనేజర్ స్ ఎన్నికల్లో దొరై ఓడిపోయారు. నిబంధనల ప్రకారం ఆయన ఫెడరేషన్ పోస్ట్ కు అనర్హుడు కావడంతో ఈ పోస్ట్ కు ఎన్నిక అనివార్యం అయింది. కాగా, ఫెడరేషన్ కార్యదర్శిగా వెల్లంకి శ్రీనివాస్, వెంకట్ కృష్ణ కూడా పోటీచేయగా అమ్మిరాజు గారు 35 ఓట్ల ఆధిక్యత తో గెలుపొందారు. దీనితో, ఫెడరేషన్ ప్రెసిడెంట్ గా అనిల్ వల్లభనేని, కార్యదర్శిగా అమ్మిరాజు, కోశాధికారిగా సురేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అనిల్ మాట్లాడుతూ, 24 శాఖలకు చెందిన ఫెడరేషన్ లో కార్యదర్శి ఎన్నిక అనివార్యం అయింది. అమ్మిరాజు గారు కార్య దర్శి గా ఎన్నిక కావడం ఆనందంగా ఉంది. ఇండస్ట్రీ కి 24 క్రాఫ్ట్ కీలకం. కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. తనను కార్యదర్శి గా ఎన్నుకున్న సభ్యులకు అమ్మిరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన సమస్యలకు అండగా ఉంటానని తెలిపారు.

## కృష్ణాష్టమి రోజు..
# గుర్తుకు వచ్చే ఎన్టీఆర్



తెలుగు సినీ రంగానికి గుర్తింపు తీసుకొచ్చిన ఎన్టీఆర్ నటుడిగా, రాజకీయనాయకుడిగా ఆయన జీవితం ఓ మహా గ్రంథం. సినిమాల్లో స్టార్ హీరోగా ఎదిగి ఎన్నో రికార్డులను సృష్టించి పేరు, ప్రఖ్యాతలు, డబ్బు సంపాదించి తనని ఇంతటి వారిని చేసిన ప్రజలకు ఏమైనా చేయాలని రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ స్థాపించి ముఖ్యమంత్రిగా గెలిచి తెలుగు ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారు. ప్రస్తుతం ఆయన భౌతికంగా లేకపోయినా కొన్ని సినిమాలు, పండుగలు వస్తే ఆయనే గుర్తుకు వస్తారు.

ఎన్టీఆర్ ఎన్ని సినిమాలు చేసినా అందరికి రాముడు, కృష్ణుడిగానే గుర్తుంటారు. తొలిసారి సంపూర్ణ రామాయణం సినిమాలో రాముడిగా వేసి ప్రేక్షకులని మైమరిపించి నిజంగా రాముడు ఇలాగే ఉంటాడేమో అనిపించేలా చేశారు ఎన్టీఆర్. ఇక మొదటిసారి మాయాబజార్ సినిమాలో కృష్ణుడిగా కనిపించి ఆ ముగ్ధ మనోహర రూపంతో ప్రేక్షకులని మెప్పించి ఏకంగా థియేటర్స్ లో హారతులు పట్టేలా చేశారు ఎన్టీఆర్. రాముడు, కృష్ణుడు పాత్రలే కాక రావణ, శివుడు, దుర్యోధన, బ్రహ్మర్శి విశ్వామిత్ర, శ్రీమద్విరాట వీరబ్రహ్మేంద్రస్వామి, అర్జునుడు, కర్ణుడు.. ఇలాంటి ఎన్నో గొప్ప పౌరాణిక పాత్రలు పోషించారు. ఆ పాత్రల్లో జీవించి పౌరాణిక పాత్రలు పోషించాలంటే ఆయన తర్వాతే ఎవరైనా అని నిరూపించి పౌరాణిక పాత్రలకు కేరాఫ్ అడ్రెస్ గా నిలిచారు మహనీయుడు ఎన్టీఆర్.

ఈ పాత్రలతో గుడిలోనే కాదు థియేటర్ లో కూడా దేవుడ్ని చూడొచ్చు అని ఎన్టీఆర్ ప్రేక్షకులతో అనిపించారు. అసలు రాముడు, కృష్ణుడి పాత్రల్లో అయితే ఆయనే నిజంగా ఆ దేవుడేమో అనిపించేలా చేసి ఆయన ఫోటోలు, విగ్రహాలు పెట్టుకొని పూజలు చేశారు జనాలు. రాముడిగా లవకుశ, సంపూర్ణ రామాయణం, శ్రీరామాంజనేయ యుద్ధం, రామదాసు, శ్రీరామ పట్టాభిషేకం.. లాంటి పలు సినిమాల్లో మెప్పించారు.

ఇక కృష్ణుడిగా అయితే మాయాబజార్ సినిమాతో మొదలుపెట్టి.. వినాయకచవితి, దీపావళి, భక్త రఘునాథ్, శ్రీ కృష్ణార్జున యుద్ధం, కర్ణన్, వీరాభిమన్యు, శ్రీకృష్ణ తులాభారం, శ్రీ కృష్ణావతారం, శ్రీ కృష్ణ విజయం, కన్నన్ కరుణై, శ్రీకృష్ణాఆంజనేయ యుద్ధం, శ్రీమద్విరాట పర్వం.. ఇలా దాదాపు 17 సినిమాల్లో కృష్ణుడిగా నటించారు ఎన్టీఆర్. ఇందులో తమిళ్, తెలుగు సినిమాలు ఉన్నాయి. ఇన్ని సినిమాల్లో కృష్ణుడిగా నటించి అసలు నిజంగా కృష్ణుడు కూడా ఇలాగే ఉంటాడేమో అనిపించేలా చేశారు. ఆ పాత్రలో ఎన్టీఆర్ అంతలా లీనమైపోయి నటించారు. అందుకే ఇప్పటికి ఎన్టీఆర్ కృష్ణుడి వేషంలో ఉన్న ఫోటోలు, విగ్రహాలు చాలానే కనిపిస్తూనే ఉంటాయి.

# 'సారంగపాణి జాతకం' టైటిల్ ఖరారు

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఇదివరకే 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' లాంటి చక్కటి విజయవంతమైన సినిమాలు వచ్చాయి. తాజాగా వాళ్లిద్దరి కలయికలో ప్రియదర్శి కథానాయకుడిగా మరో చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'సారంగపాణి జాతకం' అనే టైటిల్ ఖరారు చేయగా, ఈ రోజు టైటిల్ తో పాటు ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు.

చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రారంభం నుంచి ముగింపు వరకు నవ్వించే ఓ పూర్తిస్థాయి జంధ్యాల గారి తరహా వినోదాత్మక సినిమా ఇది. మోహనకృష్ణ ఇంద్రగంటి ఈ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఆయనతో మా సంస్థలో మూడో చిత్రమిది. ప్రియదర్శి, 'వెన్నెల' కిశోర్, వైవా హర్ష, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల వంటి హేమాహేమీలు ఈ కథలో భాగం అయ్యారు. హీరోయిన్ రూప కొడువాయూర్, వడ్లమాని శ్రీనివాస్, రూపాలక్ష్మి, కల్పలత లు కూడా మంచి పాత్రలు చేశారు. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నత స్థాయిలో ఉంటుంది. ఇందులో నాలుగు పాటలు ఉన్నాయి. వివేక్ సాగర్ అద్భుతమైన బాణీలు అందించారు. సంగీతానికి సినిమాలో మంచి ప్రాముఖ్యం ఉంది. మా సంస్థలో 15వ చిత్రమిది. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం', 'యశోద' - హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకులకి మరో మంచి సినిమా అందివ్వబోతున్నాం. 90 శాతం చిత్రీకరణ పూర్తి అయ్యింది.




హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖలో ఇప్పటి వరకు నాలుగు షెడ్యూల్స్ పూర్తి చేశాం. నేటి నుండి సెప్టెంబరు 5 వరకి రెండు పాటలు, మిగితా సన్నివేశాలు చిత్రీకరణతో సినిమాని పూర్తి చేస్తున్నాం" అని అన్నారు.

# నా కెరీర్'కి తిరుగులేని పునాది వేసే చిత్రం "నేను - కీర్తన"



**- చిమటా రమేష్ బాబు**

చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్ బాబు ("సి.హెచ్.ఆర్")ను దర్శకుడిగా పరిచయం చేస్తూ... చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) - రిషిత - మేఘన హీరోహీరోయిన్లుగా... చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన "నేను-కీర్తన" అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కమ్ కథానాయకుడు రమేష్ బాబు, చిత్ర కథానాయకి రిషిత మీడియాతో ముచ్చటించారు. ముందుగా చిత్ర కథానాయకుడు రమేష్ బాబు మాట్లాడుతూ... "నేను - కీర్తన" కథను ఆరు నెలల పాటు శ్రమించి సిద్ధం చేశాను. ఈ కథకు దర్శకుడిగా, హీరోగా నేనయితేనే పూర్తి న్యాయం చేయగలనిపించింది. నా నిర్ణయాన్ని అమెరికాలో ఉంటున్న మా సోదరి సమర్ధించి, అన్ని విధాలా సహాయసహకారాలు అందించింది. దర్శకుడుగాను, హీరోగానూ నాకు చాలా మంచి పేరు తెస్తుందనే నమ్మకం నాకుంది. ఈనెల 30న విడుదలవుతున్న "నేను కీర్తన" ఘన విజయం సాధిస్తుందనడంలో సందేహాలకు తావులేదు. ఈ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయం అవుతున్న రిషితకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంది. అలాగే సెకండ్ హీరోయిన్ మేఘన, స్పెషల్ సాంగ్ చేసిన రేణు ప్రియలకు కూడా ఈ చిత్రం మంచి పేరు తెస్తుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144